శ్రీరస్తు

# వృక్షాయుర్వేదము

ఆంధ్రతాత్పర్యసహితము.

చెన్నపురి:

బి. [illegible]స్త్రులు అండ్ సన్సు వారిచేఁ

[illegible] - ముద్రితము.

[illegible]33

19197

[illegible]ghts Reserved.

## జ్యోతిష గ్రంథములు.

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| ఆరూఢరత్నసిద్ధాంజనము ... | 0 | 12 |
| కాలామృతము, మేలుప్రతి ... | 1 | 0 |
| గౌళిశాస్త్రము, తెనుఁగు ... | 0 | 2 |
| జలార్గళశాస్త్రము, ఆంధ్రటీకాసహితము ... | 0 | 4 |
| ముహూర్తదర్పణము, సటీక ... | 0 | 12 |
| జాతకచంద్రిక, గోపాలరత్నాకరము, సాంధ్రతాత్పర్యం | 0 | 8 |
| రెట్టమతశాస్త్రము, సాంధ్రతాత్పర్యము ... | 0 | 10 |
| బృహజ్జాతకము, ఆంధ్రటీకాతాత్పర్య వ్యాఖ్యాన సహితము, చక్కనిప్రతి ... | 2 | 0 |
| షోడశప్రశ్నరత్నావళి, నెపోలియన్ అనుష్ఠించిన ప్రశ్నగ్రంథమునకు తెనుఁగు ... | 0 | 3 |
| శ్రీపతి, సాంధ్రతాత్పర్యము ... | 1 | 8 |
| ఛప్పన్నము, ప్రశ్నశాస్త్రము, సాంధ్రతాత్పర్యము | 0 | 6 |
| నక్షత్రచూడామణి, చక్కనిప్రతి ... | 0 | 6 |
| సర్వార్థచింతామణి ,, ... | 0 | 12 |
| లఘుజాతకము, సాంధ్రతాత్పర్యము ... | 0 | 12 |
| భృగుసూత్రములు ,, ... | 0 | 6 |
| భావార్థచంద్రిక ,, ... | 0 | 8 |
| వృద్ధపారాశర్యము ,, ... | 0 | 10 |
| కేరళప్రశ్నము, సాంధ్రతాత్పర్యము ... | 0 | 3 |
| మయవాస్తువు ,, ... | 0 | |
| వాస్తుసర్వస్వము ,, ... | 0 | 4 |
| వనమాల (వర్షఫణి) ,, ... | 0 | 3 |
| స్వప్నశాస్త్రము ,, ... | 0 | 3 |
| కృష్ణవాస్తుశాస్త్రము, అను వాస్తుసారసంగ్రహము | 0 | 8 |

శ్రీరస్తు.

# వృక్షాయుర్వేదము

ఆంధ్రతాత్పర్యసహితము.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారిచే

ప్రకటితము.

1933.

*All Rights Reserved.*

49197

PRINTED BY
V. RAMASWAMY SASTRULU & SONS,
AT THE SRI RAMA PRESS,
Tondiarpet, Madras.—1933—750.

# పీఠిక.

పరమేశ్వరునిచే సృజియింపఁబడిన సకల చరాచరములకును రోగములు కలవు. కావుననే మహర్షులు మనుజులకుం బోలె పశ్వాదులకును, వృక్షాదులకును గలరోగములకు చికిత్సలను దెలిపియున్నారు. వృక్షరోగలక్షణచికిత్సాదులను రచియించిన మహాత్ములు దానికి వృక్షాయుర్వేద మని పేరిడిరి. ఏలన:— మనుజులకు ఆయుస్సంరక్షణవిధానమును బోధించిన తెఱంగుననే వృక్షములకును ఆయుఃస్సంరక్షణవిధానమును బోధించియున్నారు. ఆహేతువుచేతనే 'వృక్షాయుర్వేదము' అని పేరిడఁబడియె. ఈవిషయమంతయు నీగ్రంథమునందే తెలుపఁబడియున్నందున నిచ్చట విశదీకరింపలేదు.

ఈ 'వృక్షాయుర్వేదశాస్త్రము' సంపూర్ణముగా నెచ్చటను గానంబడలేదు. ప్రకృతమున బజారులో దొరకు గ్రంథము తప్పులతుప్పలైయుండుటంజేసి యిది పఠింపనర్హమై యుండుటే కాక, గ్రంథప్రాశస్త్యమునకుఁ గూడ న్యూనతకల్గినది. ఇప్పుడు మే మీగ్రంథమును మఱికొన్ని వ్రాతప్రతులతో సంప్రతించి పండితులచే సంస్కరింపించి ముద్రించినారము. ఈశాస్త్రమింకను విస్తరముగా నుండునని తోఁచుచున్నది. అయినను ఇది మునుపటికంటె రెండింతలైనది. విజ్ఞులు మాపరిశ్రమమును గ్రంథపఠనముచేతనే యెఱుంగఁ గలరని నమ్మి విశేషాకారముగా నీపీఠికను వ్రాయుటను విరమించితిమి.

ఇట్లు,

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్.

# విషయసూచిక.


| విషయము. | | పుట. |
|---|---|---|
| వృక్షజీవనిర్ణయము | ... | 1 |
| వృక్షారోపణమహిమ | ... | 3 |
| వృక్షారోపణఫలనిరూపణము | ... | 6 |
| వృక్షారోపణప్రథమకర్తవ్యము—వృక్షారోపణవిధానము. | | 10 |
| వృక్షారోపణప్రదేశనిర్ణయము | ... | 13 |
| వృక్షారోపణభూనిరూపణము | ... | 14 |
| పాదపభేదవివరణము | ... | 16 |
| వృక్షారోపణకర్తవ్యము | ... | 22 |
| బీజావాపనమంత్రము | ... | 23 |
| వృక్షారోపణఖాతాదినిరూపణము | ... | 24 |
| వృక్షారోపణోపయుక్తనక్షత్రములు | ... | 25 |
| వృక్షరక్షణమంత్రము | ... | ,, |
| బీజావాపనకాలనిర్ణయము | ... | 27 |
| వృక్షసేచనవిధానము | ... | ,, |
| కుణపజలలక్షణము | ... | 28 |
| వృక్షరోగనిదానము | ... | 29 |
| వృక్షచికిత్సావివరణము | ... | 31 |
| రసోద్భవపద్ధతి—సుగంధకరణపద్ధతి | ... | 36 |
| ఫలపుష్పపచనపద్ధతి—స్త్రీకృతదోహదలక్షణము | ... | 37 |
| అంకోలతైలవిధి | ... | 38 |
| పుష్పదోహదలక్షణము—సామాన్యదోహదలక్షణము | | 39 |
| వృక్షవిచిత్రకరణము | ... | 52 |
| ఫలశ్రుతి | ... | 60 |


శ్రీరస్తు.

# వృక్షాయుర్వేదము

## సాంధ్రతాత్పర్యము.

### వృక్షజీవనిర్ణయము.

వాక్యమ్. నను మనుజానాం బాహ్యాన్తరేన్ద్రియవతాం సుఖదుఃఖమనుభవతాంపఞ్చమహాభూతవికారసముదాయాత్మకశరీరిణామివ వృక్షాణాం సుఖదుఃఖజననమరణం చేతి స్వాభావిక మితి బోద్ధవ్యమ్. తదుక్తం శ్రీమహాభారతే శాన్తిపర్వణి భృగుభరద్వాజసంవాదే.

తాత్పర్యము. బాహ్యేంద్రియములును, అంతరింద్రియములును గల్గి సుఖదుఃఖములను అనుభవించుచు పంచమహాభూతమయ శరీరము గలమనుష్యులకువలెనే వృక్షములకును సుఖదుఃఖములు జననమరణములును స్వభావసిద్ధములని తెలియఁదగినవి. ఈవిషయము మహాభారతము శాంతిపర్వములో భృగుభరద్వాజసంవాదమునందు చెప్పఁబడియున్నది.

ఘనానామపి వృక్షాణామాకాశోఽస్తి నసంశయః,
తేషాం పుష్పఫలవ్యక్తిర్నిత్యం సముపపద్యతే. 1

కఠినములగు వృక్షములకు ఆకాశగుణము కలదు. కాఁబట్టి యేవానికిఎల్లపుడును పుష్పములును ఫలములును గలుగుచున్నవి.

ఊష్మతో మ్లాయతే పర్ణం త్వక్ఫలం పుష్పమేవచ,
మ్లాయతే శీర్యతే చాపి స్పర్శస్తే నాత్ర సంశయః.

కాఁక (వేఁడిమి) వలన చర్మము (పట్ట), పండ్లు, పువ్వులు ఇవి వాడుచున్నవి. ఆకులురాలుట, పట్టచెడిపోవుట ఇవి నిస్సంశయముగా స్పర్శగుణముచేతనే కలుగుచున్నవి.

వాయ్వగ్న్యశనినిర్ఘోషైః ఫలంపుష్పం విశీర్యతే,
శ్రోత్రేణగృహ్యతే శబ్దస్తస్మాచ్ఛృణ్వన్తిపాదపాః.

వాయువువలనను, అగ్నివలనను, పిడుగువలనను, పండ్లును పువ్వులును శైథిల్యమునొందుటంబట్టి వృక్షములు శబ్దమును గ్రహించి వినుచున్నవి.

పుణ్యాపుణ్యైస్తథా గన్ధైర్ధూపైశ్చ వివిధైరపి,
అరోగాః పుష్పితాస్సన్తి తస్మాజ్జిఘ్రన్తి పాదపాః.

సుగంధదుర్గంధములగు పలుతెఱఁగులైన ధూపములచే వృక్షములు రోగవిముక్తినొంది పుష్పించుటంబట్టి వృక్షములకు ఆఘ్రాణించుశక్తికలదు. కావున, వృక్షములకు ఘ్రాణేంద్రియము కలదు.



పాదైస్సలిలపానాశ్చవ్యాధీనాం చాపిదర్శనాత్,
వ్యాధేః ప్రతిక్రియత్వాచ్చవిద్యతే రసనంద్రుమే.

వృక్షములువ్రేళ్లచేత జలమును పీల్చుటవలనను, అవివ్యాధి నొందియుండుట కనఁబడుటవలనను, ఆరోగములు ఔషధములచే నివృత్తియగుటవలనను చెట్లకు రసనేంద్రియము కలదు.

సుఖదుఃఖయోశ్చ గ్రహణాచ్ఛిన్నస్య చ విరో
హణాత్, జీవం పశ్యామి వృక్షాణామచైతన్యం
న విద్యతే. 6

వృక్షములు సుఖదుఃఖములను గ్రహించుటవలనను, ఛేదింపఁబడినవి మరల మొలచుటవలనను, వృక్షములు జీవము కలవని చూచుచున్నాము.

తేన తజ్జలమాదత్తం జరయత్యగ్నిమారుతౌ,
ఆహారపరిణామాచ్చ స్నేహోవృద్ధిశ్చజాయతే.7

వృక్షములు జీవము కలవియగుటచేత, అవి గ్రహించినజలమును అగ్నియువాయువును జీర్ణింపఁజేయుచున్నవి. ఇందువలన వృక్షములకు ఆహారపరిణామము కలదు. (అనఁగా ఆహారము కావలయును.) ఆహారమును గైకొనుటచేతనే స్నేహవృద్ధి (చెట్లు బలియుంట, అనఁగా మజ్జ వృద్ధియగుట) కల్గుచున్నది.

## వృక్షారోపణమహిమ.

బహుభిర్బత కిం జాతైః పుత్రైర్ధర్మార్థవర్జితైః,
వర మేకః పథితరుర్యత్ర విశ్రమతే జనః. 8

దానము చేయనట్టియుం, పురుషార్థములను గోరనట్టియు పెక్కండ్రు సుతులుపుట్టుటకంటె మార్గమందు జనులు విశ్రమించుటకుఁ దగినచెట్టొకటిశ్రేష్ఠము. (అనఁగా అయోగ్యులగు పుత్త్రులను కని పోషించుటకంటె మంచినీడనిచ్చు చెట్టును పలువురు నడుచుమార్గమందు పెట్టి పోషించుట శ్రేష్ఠము).

దశకూపసమా వాపీ దశవాపీసమో హ్రదః,
దశహ్రదసమః పుత్రో దశపుత్త్రసమో ద్రుమః. 9

పదిబావులతో సమ మొకదిగుడుబావి. పదిదిగుడుబావులతోఁ దుల్య మొకమడుఁగు. పదిమడుఁగులతో సమాన మొక పుత్త్రుఁడు. పదుగురుపుత్త్రులతో సమ మొకవృక్షము. (కావున, చెట్లుపెట్టుట మిక్కిలి శ్రేష్ఠమని భావము).

యావద్దినాని తులసీ రోపితా యద్గృహే వసేత్,
తావద్వర్ష సహస్రాణి వైకుణ్ఠే స మహీయతే. 10

ఎవనిగృహమునందు ఎన్నిదినములు తులసిచెట్టుండునో అన్నివేలసంవత్సరములు వాఁడు పరమపదమునం దుండును.

యస్తు సంరోపయేద్బిల్వం శఙ్కరప్రీతికారకమ్,
తత్కులే హి సదాలక్ష్మీస్సన్తిష్ఠేత్పుత్త్రపౌత్త్రకీ.

ఎవఁడు శివప్రీతికరంబగు బిల్వవృక్షమును నాటునో, వాని వంశమునందు పుత్త్రపౌత్త్ర పారంపర్యముగ లక్ష్మీదేవి యెడబాయకుండును.

అశ్వత్థ మేకం పిచుమన్ద మేకం
న్యగ్రోధ మేకం దశ తిన్త్రిణీకం,



కపిత్థబిల్వామలకత్రయంచ
పఞ్చామ్రవాపీ నరకం నపశ్యేత్. 12

రావిచెట్టొకటి, వేపచెట్టొకటి, మఱ్ఱిచెట్టొకటి, చింతచెట్లుపది, వెలగచెట్లుమూఁడు, బిల్వచెట్లుమూఁడు, ఉసిరికచెట్లు మూఁడు, మామిడిచెట్లుఅయిుదు ఇట్లు వనము నిర్మించినవాఁడు నరకమును జూడఁడు. (అనఁగా స్వర్గలోకమునకుం జనును.)

గృహస్య పూర్వదిగ్భాగే న్యగ్రోధస్సర్వకామ
దః,ఔదుమ్బరస్తథాయామ్యే వారుణ్యాం పిప్ప
లశ్శుభః. 13

ప్లక్షశ్చోత్తరతో ధన్యః విపరీతస్తు వర్జయేత్,
వర్జయేత్పూర్వతోఽశ్వత్థం ప్లక్షం దక్షిణతో
గృహాత్ 14

న్యగ్రోధః పశ్చిమే వర్జ్యః తథోదుమ్బర ముత్తరే.

ఇంటికితూర్పున మఱ్ఱిచెట్టునుంచిన సర్వాభీష్టసిద్ధియగును. దక్షిణమున మేడిచెట్టుంచిన శుభకరము. పడమటరావిచెట్టు మంగళప్రదము. ఉత్తరమున జువ్విచెట్టునిడిన శ్రేయస్కరము. దీనికి వ్యతిరిక్తముగ నుంచఁగూడదు. (అనఁగా, తూర్పునరావిచెట్టును, దక్షిణమునజువ్విచెట్టును, పడమటమఱ్ఱిచెట్టును, ఉత్తరమున మేడిచెట్టును నుంచఁదగదు.)

న కుర్యాద్యామ్యనైరృత్యాగ్నేయేష్వపి హి
వాటికా,అన్యథా కలహోద్వేగా కష్టం వా లభ
తే కృతే. 15

తస్మాత్ప్రాజ్ఞాం హి శుభదం పుత్రపౌత్రాదివర్ధనమ్,
పశ్చిమోత్తరపూర్వేషు భవేదుపవనం కృతమ్.

గృహమునకు దక్షిణము నిరృతి ఆగ్నేయ దిక్కులందు ఉద్యానము నిర్మింపఁగూడదు. ఇట్లు వేసినయెడల కలహమును భయమును కష్టమును కల్గును. కాఁబట్టి రాజులచేత పడమరఉత్తరము తూర్పు అను నీదిక్కులందు ఉపవనము నిర్మించినచో మంగళప్రదమును పుత్రపౌత్రాభివృద్ధియును కల్గును.

## వృక్షారోపణఫలనిరూపణము.

సర్వేషాం వృక్షజాతీనాం ఛాయా వర్జ్యా గృహే
సదా, అపి సౌవర్ణికం వృక్షం గృహద్వారే న రో
పయేత్. 17

ఏవృక్షమైనప్పటికిని గృహమునకు నీడనిచ్చునదిగానుండఁదగదు. బంగారుచెట్టుగా నున్నప్పటికిని గృహద్వారమునందుంచరాదు.

బదరీకదళీ చైవ దాడిమా బీజపూరకమ్,
యస్య గేహే ప్రరోహన్తి తద్గృహీ న ప్రరోహతి.

రేగు, అరఁటి, దానిమ్మ, మాదీఫలము ఇవి ఎవనిగృహమునందు వృద్ధినొందునో, ఆగృహస్థుఁడు వృద్ధినొందఁడు.

పలాశాః కాఞ్చనారాశ్చ తథాశ్లేష్మాతకార్జునాః,
కరఞ్జ పఞ్చమావృక్షాః నారోప్యా స్సుఖినో
గృహే. 19



మోదుగు, సంపెఁగ, విరిగి, మద్ది, కానుగు, అనునీయైదు చెట్లను గృహమునందు సుఖముననుండువాఁడు నాటఁగూడదు. (అనఁగా ఈవృక్షములనుంచరాదని భావము).

నీలీం హరిద్రాం చ నర స్సదోప్తా
పుత్రైర్ధనై స్సంక్షయ మభ్యుపేయాత్,
ఏతాంస్తు సర్వాన్ స్వయ మేవ జాతాన్
ఛిన్ద్యాదృషీణాం వచనాద్విధిజ్ఞః. 20

నీలి, పసుపు అనువీనిని ఎవఁడు ఇంటితోఁటలో వేయునో, వానికి పుత్రనాశమును ధననష్టమును కల్గును. పైనిచెప్పిన చెట్లురెండును స్వయముగా మొలచినను దీసివేయవలయునని మహర్షులు ఆనతిచ్చిరి.

ఆరామమధ్యేచ గృహాన్తరేచ
యస్సర్షపాన్ నిక్షిపతేఽతిమూఢః,
పరాభవం సోఽపి రిపోర్న జేతా
హానిం ధనానాం చ న సాధకానామ్. 21

ఎవ్వఁడు ఉపవనమందుఁగాని, ఇంటితోఁటయందుఁగాని ఆవాలుచల్లించునో, వాఁడు శత్రువులచే జయింపఁబడినవాఁడై, ధనహీనుఁడై నశించును.

మాతులుఙ్గరజనీసకట్వికీ
కింశుకశ్చ గిరికర్ణికా సితా,
తిన్త్రిణీకవిఫలాక్షనీలికాః
కోవిదార ఇతి భీతిదో గణః. 22

మాదీఫలముచెట్టు, పసుపు, ములుమోదుగు, తెల్లనికొండగోగు, చింతచెట్టు, విభలాక్షము (గచ్చ), సీరి, కోవిదారము (ఎఱ్ఱకాంచనము) ఈచెట్లు భయప్రదములు (కావున వీనిని పెట్టి పెంచరాదు).

అన్యచ్చ—

ప్లక్షః పలాశ స్త్వథ కోవిదారః
సాంకోలవృక్ష స్త్వతిఘాతుకశ్చ,
శ్లేష్మాతక శ్చైవ విభీతక శ్చ
స్వయం ప్రజాతా అపతాభివర్జ్యాః. 23

జువ్వి, మోదుగు, కోవిదారము (ఎఱ్ఱకాంచనము), ఊడుగు, ఇంగువచెట్టు, విరిగిచెట్టు, తాండ్రచెట్టు ఇవి తోఁటయందు తమంతట మొలచినప్పటికిని తీసిపాఱవేయవలయును.

పూర్వేతు వంశః కరమర్దమంచ
పారావతో దక్షిణతః ప్రశస్తః,
ప్రత్యగ్వపే దామలకీ కపిత్థః
కర్కంధువృక్షం చ సహోత్తరేణ. 24

తోఁటయందు తూర్పున వెదురు, కరివేప ఈచెట్లును; దక్షిణమున పారావతవృక్షమును; పడమట ఉసిరికచెట్టును; ఉత్తరమున రేగు, వెలగ అనుసీచెట్లును ఉంచినయెడల శుభము కల్గును.

కుసుమం ఫలమప్యుపభోగసహం
ఫలినోపి న యస్య దళన్తి శిఖాః,



కుసుమేన వినైవ ఫలంతి చ యే
నభవంతి శుభా స్త ఇహైవ ద్రుమాః. 25

పువ్వులును పండ్లును భోగమున కుపయుక్తములైనవి. ఏవృక్షములు పుష్పింపకయు ఫలింపకయు కొనలయందు ఆకులును లేకయుండునో, ఏచెట్లు పుష్పించకయేకాయలుకాచునో, ఆచెట్లు తోఁటయందుంచఁదగదు. అవి అశుభఫలమునే యిచ్చును. (పుష్పించక కాచునవి పనస, మేడి మొదలగునవి).

యేచాపహృత్యా ఫలపుష్పహీనాః
సంకీర్తితారక్తిసుపాదపాస్తే,
తైర్నిత్య ముద్యానగృహాంతరస్థైః
న వృద్ధిమాప్నోతి పుమాన్ కదాచిత్. 26

ఏచెట్లు ఫలపుష్పములులేనివై యుండునో, ఆచెట్లుఎంతటి మనోజ్ఞమైనవిగా నున్నప్పటికిని, వానిని తోఁటలయందుంచఁగూడదు. అవి ఎప్పటికిని వృద్ధినీయవు. (అనఁగా అశుభకరమని భావము).

క్షీరీకాకదలీద్రాక్షా ప్రియాళుః పనసాన్వితమ్,
తరూన్ సంరోప్యనోద్విగ్నో జాయతే సప్తజన్మసు

పాలచెట్టు, అరఁటిచెట్టు, ద్రాక్ష, మొరటచెట్టు (చాఱపప్పుచెట్టు), పనసచెట్టు ఇవి పెట్టి పెంచినవాఁడు ఏడు జన్మములు సుఖవంతుఁడుగా నుండును. (పూర్వోక్తశ్లోకముల ననుసరించి వీనిలోఁ గొన్ని తోఁటయందుంచఁగూడదని బోధమయ్యెడిని. అనఁగా పొలములయందుంచవచ్చునని తాత్పర్యము).

అన్యానపి తరూన్రోప్య ఫలపుష్పోపయోగినః,
రత్నధేనుసహస్రస్య ఫలం ప్రాప్నోతి మానవః.

ఫలపుష్పముల నిచ్చెడువృక్షములను బెట్టినవాఁడు రత్నాభరణములతో నలంకరింపఁబడిన వేయిగోవులను దానముచేసి నంతటిఫలమును బొందును.

### వృక్షారోపణ ప్రథమకర్తవ్యము.

ఫలిన్యశోకపున్నాగశిరీషానింబచంపకాః,
మాఙ్గల్యాః ప్రథమం రోప్యా భల్లాతస్తు గదావహాః.

ప్రేంకణపుచెట్టు, అశోకము, సురపొన్న, దిరిసెనము, వేఁప, సంపెఁగ ఇవి మంగళప్రదములు. కాఁబట్టి వీనిని మొదట వేయఁదగినవి. జీడిచెట్టు రోగప్రదము కాన దానిని వేయఁగూడదు.

అరిష్టాశోకపున్నాగశిరీషాస్సప్రియాళవః,
మాంగల్యాః పూర్వ మారామే రోపణీయా
గృహేషు చ. 30

వేఁప, అశోకము, సురపొన్న, దిరిసెనము, మొదట (చాఱపప్పు)చెట్టు ఇవి శుభప్రదములుగాన, వీనిని ఉద్యానవనంబులయందును, ఇండ్లతోఁటలయందును మొదట నుంచవలయును.

### వృక్షారోపణవిధానము.

అయథావిహితానాం య
ద్వృక్ష్మనోజ్ఞతాసంపదో న స్తః,



కథయామ్యత స్తరూణాం
రోపణవిధానం యథోద్దిష్టమ్. 31

శాస్త్రోక్తప్రకారముగా చెట్లు పెట్టనియెడల, మనోహరతయు ఫలసమృద్ధియు లేక యుండును. కాఁబట్టి యథావిధిగా వృక్షములను నాటవలయును.

వాక్యమ్. తతో బహిర్దేశే దేవతా మావాహ్య షోడశోపచారై రర్చయేత్. తతో వృక్షాణాం మంగళస్నానం యథాసంభవం కారయిత్వా, వస్త్రగంధపుష్పధూపదీపై రర్చయిత్వా, హేమరౌప్యపుష్పాణి వృక్షేషు బద్ధ్వా, బాలానా మివ వృక్షాణాం నేత్రే గృహీత్వా, హేమశలాకయా గృహీత రంజనఫలాత్త హేమసూచ్యా కర్ణవేధనం కుర్యాత్. తత్ర కుణ్డవిధినాఽగ్నిం ప్రతిష్ఠాప్య సౌమ్యంచరుం శ్రపయిత్వా, అభ్యభోగానంతరం సోమో దేవ మితిమన్త్రేణ సమిదాజ్యహోమం కృత్వా, స్విష్టకృతేతిమన్త్రేణ సమిదాజ్యతిలాన్ శతంవాతదర్ధం వా జుహుయాత్. తతో హోమశేషం సమాప్య కుండసమీపస్థాపితకలశోదకేన యజమానస్య ఆచార్యో అభిషేచనం కుర్యాత్. తతః వాసోహిరణ్యాదిభిః దక్షిణాందద్యాత్. ఆచార్యోదయంతత్రాగతేలగ్నకాలేగామేకాం సర్వాలక్షణసంపన్నా మలంకృతా మాదాయ

మధ్యాదుదఙ్ముఖ ముత్సృజేత్. తాం ఆచార్యాయ ప్రదద్యాత్. తతో దినచతుష్టయం బ్రాహ్మణ
భోజనాది మహోత్సవః కార్యః. 32

వనప్రతిష్ఠచేయువారు దేవతలను బూజించి వృక్షములకు మంగళస్నానమొనర్చి, వస్త్రగంధధూపదీపములచే నర్చించి, బంగారము వెండి వీనితో పుష్పములుచేసి వానిని ఆచెట్లకుఁగట్టి, కన్నులుతెఱచి (వృక్షములకు కన్నులుంగీచి), బంగారపుసలాకతో చెవులుకుట్టి (ఆకులనుపొడిచి), హోమముచేసి, 'సోమోదేవ' అను మంత్రముచే సమిదాజ్యహోమము కావించి, 'స్విష్టకృత' అను మంత్రముచే సమిదాజ్యతిలలతో నూఱు లేక, ఏఁబదిమాఱులు హోమ మొనర్పవలయు. హోమశేషమును కలశజలంబులచే యజమానియొక్క ఆచార్యునివలన వృక్షములకు అభిషేకము చేయవలయును. పిమ్మట వస్త్రములను ధనమును దానముచేయవలయును. ఆచార్యునికొఱకు మంచియావును అలంకరించి వనప్రతిష్ఠాస్థలంబునందు మధ్యభాగంబున ఉత్తరముఖముగా వదలవలయును. అనంతరము దానిని ఆచార్యులకొసంగవలయును. పిమ్మట నాదినము మొదలు బ్రాహ్మణులకు భోజనమిడవలయును. దేవాలయములకు ఉత్సవములు చేయవలయును.

అనేన విధినాయస్తుకుర్యాద్వృక్షోత్సవంబుధః,
సర్వాన్ కామానవాప్నోతిపరమానన్దమశ్నుతే.
యశ్చైకమపిరాజేంద్ర వృక్షంసంస్థాపయేన్నరః
సోఽపిస్వర్గేవసేద్రాజన్! యావదింద్రాయుతత్ర
యమ్. 34



ఓరాజా! ఎవఁడు పూర్వోక్త విధిప్రకారముగా వృక్షంబుల నిడి పోషించునో, వాఁడు సకలసిద్ధులను పరమానందమును బొందును. మఱియు వాఁడు స్వర్గలోకమునందు ఇంద్రుని యొక్క మూఁడు అయుతసంవత్సరములు స్వర్గలోకమునందు వసియించుచుండును.

యేజుహ్వతి ప్రతిదినం విధివద్ద్విజోఽపి
యేచాపి ధర్మనిరతాః పితృమాతృభక్తాః,
భక్త్యాచ యే సురగణానభిపూజయన్తి
తేషాం గతిం భజతి పాదపరోపణేన. 35

ఎవ్వఁడు ప్రతిదినమును బ్రాహ్మణులను సంతుష్టిపఱచునో, ఎవ్వఁడు దానధర్మములుచేయునో, ఎవ్వఁడు తలిదండ్రులకు శుశ్రూషలొనర్చుచుండునో, ఎవ్వఁడు దేవతలను పూజించునో, అట్టివాఁడు పొందెడి ఉత్తమపదమును చెట్టుపెట్టినవాఁడు పొందును.

## వృక్షారోపణప్రదేశనిర్ణయము.

ప్రాన్తచ్ఛాయావినిర్ముక్తా నమనోజ్ఞాజలాశయాః,
యస్మాదతో జలప్రాన్తేష్వారామాన్వినివేశయేత్.

చెఱువులు, గుంటలు, బావులు, మడుగులు, నదులు మొదలగు జలాశయములుగలచోట ఆరామంబును (తోఁట) నిర్మింపవలయును. అట్లు చెట్ల నుంచనియెడల మనోహరముగ నుండదు. (అనఁగా జలాశయప్రదేశములందే వనము లేక, ఆరామము నిర్మింపఁదగునని భావము).

## వృక్షారోపణభూనిరూపణము.

విషపాషాణవల్మీకబిలదుష్టాతథోషరా,
దుష్టోదకా శార్కరిలా తరుభ్యోనహితామహీ.

విషముగల రాళ్లుగల ప్రదేశము, పుట్టలుగల ప్రదేశము, గోతులుగలచోటు, చవిటినేల, మంచినీళ్లులేనిభూమి, గులకరాతినేల ఇవి చెట్లునాటుటకు పనికిరాదు. 'విషపాషాణ' అనుదానికి కొందఱు విషమమైనభూమియు, ఱాళ్లుగల నేలయు పనికిరాదని తాత్పర్యము వ్రాసియున్నారు.

శ్యామాసమాసన్నజలా హారీతాతరుణాఙ్కురా,
తస్యాంసర్వేయథాస్థానం ప్రరోహన్తిమహీరుహాః.

శ్యామలవర్ణమైన భూమియును, మిక్కిలి లోఁతుగాక జలము ప్రవహించుభూమియును, పచ్చనిగడ్డి చక్కఁగా పెరుఁగునట్టిచోటును, చెట్లునాటుటకు శ్రేష్ఠమైనది.

నజాఙ్గలానచానూపా భూమిఃసాధారణాశుభా,
తస్యాంసర్వేఽపి తరవః ప్రరోహన్తినసంశయః.

జలము తఱచుగాలేనిదియు (నిరంతరము భూమి చెమ్మగిల్లకయుండు ప్రదేశము), జలముకలదియు నగు సాధారణమైనభూమి శ్రేష్ఠమైనది. అట్టిభూమియందు సకల వృక్షములను నిస్సంశయముగా నాటవచ్చును.

పనసలికుచతాలీవంశజమ్బీరజమ్బూ
తిలకఘటకదమ్బామ్రాతఖర్జూరపూగాః,



కదలీతినిశమృద్వీకేతకీనారికేళ
ప్రభృతయఇతిచాన్యేప్రాయశోఽనూపజాస్స్యుః.

పనస, గజనిమ్మ, తాటిచెట్టు, వెదురు, నిమ్మ, నేరేడు, తిల్వము, ఘటము, కడిమి (కదప), మామిడి, ఖర్జూరము, పోఁక, అరఁటి, నెమ్మి, ద్రాక్ష, మొగలి, టెంకాయచెట్టు ఈ మొదలగు వృక్షములను విశేషముగా జలముగల ప్రదేశమునం దుంచవలయును.

శోభాఞ్జనశ్రీఫలసప్తపర్ణి
శోకాలికా శోకశమీ కరీరాః,
కర్కన్ధురాకేచరనిమ్బశోకా
వృద్ధిం లభన్తే భువి జాఙ్గలాయామ్. 41

మునఁగ, మారేడు, ఏడాకులరఁటి, శోకాలిక (తాండ్ర?) అశోకము, జమ్మి, గన్నేరు, రేగు, బలురక్కసి, వేప, శోకవృక్షము ఇవి జలములేని భూమియందు పెరుఁగును.

జమ్బూవేతసవానీరకదమ్బోదుమ్బరార్జునాః,
బీజపూరశ్చ మృద్వీకా లికుచాశ్చసదాడిమాః.
అజోఙ్కలాశ్చ తథా చైవ తిలకాపనసాస్తథా,
తిమిరామ్రాతకాశ్చేతిషోడశానూపజాస్మృతాః.

నేరేడు, ప్రబ్బలి, కడప, మేడి, మద్ది, మాదీఫలము, ద్రాక్ష, నిమ్మ, దానిమ్మ, ఊడుగు, తిలకము, పనస, కానుఁగు, మామిడి ఈపదునాఱువృక్షములును జలము విశేషముగాఁ గల స్థలమున వృద్ధినొందును. (ఈశ్లోకమునందు "షోడశ" అని యున్నది. కాని వృక్షములు పదునైదుమాత్రమే చెప్పఁబడి

యున్నవి. కావున "అశోకాలాశ్చతథావంశ" అని పఠించిన చో పదునాఱగును. వంశము=వెదురు.

బీజపూరకపున్నాగచమ్పకామ్రాతముక్తకాః,
ప్రియఙ్గుదాడిమాద్యాశ్చసాధారణసముద్భవాః

మాదీఫలము (దబ్బ), పొన్న, సంపెఁగ, అంబాళపుచెట్టు, ముక్తకము, ప్రేంకణపుచెట్టు, దానిమ్మ ఇవి సాధారణమైన భూమియందు వృద్ధినొందును.

### పాదపభేదవివరణము.

వనస్పతిద్రుమలతా గుల్మాః పాదపజాతయః,
బీజాత్కాణ్డాత్తథా కన్దాత్తజ్జన్మత్రివిధం విదుః.45

వనస్పతి, ద్రుమము, లత, గుల్మము అని వృక్షములు నాలుగువిధములు. ఇవి విత్తనములవలనను, కొమ్మలవలనను, గడ్డ (దుంప) వలనను ఇట్లు మూఁడువిధములందుఁ బుట్టునని తెలియఁదగినది.

తేవనస్పతయఃప్రోక్తా వినాపుష్పైః ఫలన్తియే,
ద్రుమాశ్చాన్యేనిగదితాఃపుష్పైస్సహాఫలన్తియే.

పువ్వులు పూయకయే కాయలు కాచునది వనస్పతి.పువ్వులు పూచి కాయలు కాఁచునది ద్రుమము.

ప్రసరన్తిప్రతానైర్యా స్తాలతాః పరికీర్తితాః,
బహుస్తమ్బా విటపిన ఏతేగుల్మాః ప్రకీర్తితాః.

తీఁగెలుగానుండునది లతయనియు, మిక్కిలి కొమ్మలుగలిగి గుబురుగా నుండునది గుల్మమనియు చెప్పంబడును.



జమ్బూచమ్పకపున్నాగా నాగకేసరతిన్త్రిణీ,
కపిత్థబదరీబిల్వకుమ్భకారిప్రియఙ్గవః. 48
పనసామ్రమధూకాద్యాః కరమర్దాశ్చ బీజజాః,

నేరేడు, సంపెగ, పొన్న, నాగకేసరము, చింత, వెలగ, రేగు, మారేడు, కుంభకారి, ప్రేంకణము, పనస, మామిడి, ఇప్ప, కరివేప ఈమొదలగు వృక్షములు విత్తనమువలనఁ బుట్టును. (ఆదిశబ్దముచేత తఱుచుగా నన్నివృక్షములును బుట్టునని తెలియఁదగును.)

తామ్బూలీసిన్ధువారశ్చ తగరాద్యాశ్చకాణ్డజాః.

తమలపాకు, వావిలి, తగరము (తంటెము), ఇవి తీఁగెల వలనఁ బుట్టును. (ఆదిశబ్దముచేత దొండ, సంపెగ మొదలగు వానిని గ్రహింపఁదగినది.)

పాటలా దాడిమీ ప్లక్ష కరవీర కటాదయః,
మల్లికో దుమ్బరః కున్దో బీజకాణ్డోద్భవామతాః.

కలిగొట్టు, దానిమ్మ, జువ్వి, గన్నేరు, కటము, మల్లె, మేడి, మొల్ల ఇవి మొదలగు వృక్షములు విత్తనములవలనను, కొమ్మలవలనను వృద్ధినొందును. (ఆదిశబ్దముచేత గంగరావి, మఱ్ఱి, మామిడి మొదలగువానిని గ్రహింపవలయును.)

కుఙ్కుమార్ద్రరసోనాలుః కన్దాః కన్దసముద్భవాః,

కుంకుమపూవు, ఉల్లి, అల్లము, ముల్లంగి మొదలగునవి గడ్డలచేతఁ బుట్టును.

ఏలాపద్మోత్పలాదీని బీజకన్దాద్భవాని తు. 51

ఏలకులు, తామర, కలువ ఈ మొదలగునవి బీజముచేతను, గడ్డచేతను బుట్టును.

మృద్వీ క్షితిర్హి వృక్షాణాం హితాతస్యాం తిలా
న్వపేత్, పుష్పితాం స్తాం చ మృద్నీయా
త్తత్కర్మ ప్రథమం భువః. 52

మంచిభూమియందు నువ్వులుచల్లి అవి చక్కఁగా పుష్పించినతర్వాత ఆభూమినిదున్ని, అనంతరము విత్తనములు నాటవలయును.

అన్యచ్చ.—

సమ్యక్కృష్టేసమక్షేత్రే మాషానుప్త్వాతిలాం
స్తథా, సునిష్పన్నాన్ సముద్ధృత్య తత్ర బీజో
ప్తి రిష్యతే. 53

బాగుగా దున్ని చదును చేసినభూమియందు మినుములును, నువ్వులును చల్లి, అవి పండినతర్వాత (పుష్పించి కాయలు కాచినపిదప) ఆకంటిని తీసివైచి, అనంతరము బీజములను నాటవలయును.

అథర్తుపక్వాన్ ఫలతో విశోషితాన్
వికృష్య బీజం పయసా నిషిచ్య చ,
విశోషితాన్ పఞ్చ దినాని సర్పిషా
విడఙ్గమిశ్రేణ చ ధూపయేత్తతః. 54



సరియైనకాలమందు పండి యెండినట్టి విత్తనములను పాలలోఁ దడిపి, అయిదుదినము లెండఁబెట్టి, అటుపైని వాయువిళంగములను, నేయియు కలిపి ధూపమువేసి అనంతరము నాటవలయును.

క్షీరనిషిక్తం బీజం బృహతీతిలసర్పిషావిధుప్తం,
గోమయమృదితమథోప్తం సద్యోజాయేత ధూపి
తంవసయా. 55

పైనచెప్పినట్టు పాలలోఁ దడిపి అయిదుదినములు చక్కఁగా నెండించిన విత్తనములకు నేలములకవిత్తనములు, (లేక, వాకుడు విత్తనములు) నువ్వులు, నేయి వీనిని గలిపి ధూపమువేసి నాటినయెడల శీఘ్రముగా మొలచును. పైని చెప్పినట్లు, పాలలోఁ దడిపిన విత్తనములను గోమయముచేత మర్దించి, వసచేత ధూపమువేసి నాటినయెడల సత్వరముగ వృద్ధినొందును.

పయసానిషిక్తబీజం గోమయపరిమర్దితం విశో
ష్య తతః, మాక్షీక విడఙ్గ చూర్ణై ర్బహుశో
మృదితం ప్రజాయేత. 56

బీజములకు పాలచేఁ దడిపి, గోమయముతో మర్దించి, పిమ్మట నెండించి,వాయువిళంగముల చూర్ణమును, తేనెయుకలిపి మర్దించి నాటవలయును. (ఇట్లు నాటినచో చక్కఁగా ఫలించును.)

జమ్బ్వాప్రపనసచూతానాం సరళం లికుచస్య చ,
క్షీరసిక్తం వపే ద్బీజం ఘృతగోవిడ్విడఙ్గవత్ .57

నేరేడు, పనస, మామిడి, దేవదారు, నిమ్మ వీనిని పాలలోఁ దడిపి, నేయి, గోమయము, వాయువిళంగముల చూర్ణము వీని నన్నిటిని కలిపి విత్తనములకు మర్దనచేసి నాటవలయును.

పనసాశోకకదళీజమ్బ్వాలికుచదాడిమాః,
ప్లక్షమామలకం చైవ బీజపూరాతిముక్తకః. 58
ఏతే ద్రుమాః కాణ్డరోప్యాః గోమయేన ప్రలే
పితాః,మూలచ్ఛేదేఽథవాస్కన్ధే రోపణీయాః
ప్రయత్నతః. 59

పనస, అశోకము, అరఁటి, నేరేడు, నిమ్మ, దానిమ్మ, జువ్వి, ఉసిరిక, మాదీఫలము, (లేక, దబ్బ) అడవిచేమంతి, ఈవృక్షములను గడ్డతోఁగాని, లేక వేఱుతోఁగాని, లేక వీనిలోఁగొన్నిఁటిని కొమ్మలనుగాని నాటునపుడు గోమయముపట్టించి నాటవలయును.

ఘృతోశీరతిలక్షౌద్రవిడఙ్గక్షురగోమయాః,
మూలస్కన్ధవిలిప్తానాంసంక్రామణవిరూపణమ్.

అరఁటి మొదలగు చెట్లయొక్క గడ్డలకుఁగాని, తక్కిన చెట్లవ్రేళ్లకుఁగాని, వట్టివేళ్లచూర్ణము, నువ్వులపొడి, తేనె, వాయువిడంగములచూర్ణము, గొలిమిడి విత్తనములచూర్ణము, నేయి, పేడ వీనిని కలిపి పట్టించి నాటవలయును. (సంక్రామణ మనఁగా, ఒకచోటనుండి వేఱొకచోటికిఁ గొనిపోయి నాటుట యనియుఁ గొందఱందురు.)

స్వకాలపాకాయాతానిబలాద్బీజానిశోషయేత్,



ఆదాయాసిచ్య దుగ్ధేన చోషయే త్పఞ్చవా
సరాన్. 61

ఆయాకాలమందు పండినపండ్లను బలవంతముగా కోసి చక్కఁగా నెండఁబెట్టి పాలతోఁదడిపి అయిదుదినములు ఎండలోఁ బెట్టవలయును.

విడఙ్గసారమిశ్రేణ సర్పిషాపరిధూపితమ్, పఞ్చా
ఙ్గోపేత బృహతీ కురరీకృతభస్మనా. 62 క్షీర
మిశ్రేణతత్ప్రితః పఞ్చాహం మృదుమర్దయేత్,
దినమేకం తదాబీజం గోశకృన్మూత్రభావితమ్.
గోమయాలిప్తమచిరం జాయతే పయసోక్షితః,

బీజములకు వాయువిళంగములకషాయమును, నేయియుఁ జేర్చి పొగవేసి నేలములక,లేక వాకుడుచెట్టు సమూలముగా కాల్చిన బూడిదెయు, కురరి యనెడి పక్షిమలములను కాల్చిన బూడిదెయు అను నీరెంటిని పాలలోఁగలిపి, బీజములకు పట్టించి, (అనఁగా విత్తనములనుపిసికి) ఆతర్వాత అయిదురోజులు ఎండఁ బెట్టి, అటుపిమ్మట ఆవుపేఁడ, ఆవుమూత్రము వీనితో పిసికి ఒక్కొక్కదినము నానఁబెట్టి నాటినయెడల బీజములు త్వరగా వృద్ధినొందును.

విడంగమాక్షికాలిప్తబీజమాశు ప్రరోహయేత్.

వాయువిళంగములకషాయమును తేనెయుఁ జేర్చి విత్తనములకు పట్టించి నాటినయెడల శీఘ్రముగా మొలుచును.

గోశకృన్మర్దితే చాపి శుష్కం బీజం ప్రజాయతే,

ఎండినవిత్తనములను పేడతో మర్దించిన చక్కఁగా మొలుచును. (అనఁగా విత్తనములకు పేఁడ పట్టించి నాటుట మంచిదని యభిప్రాయము.)

బీజధానీం తృణాస్తీర్ణాం కృత్వా సిఞ్చేత్పయో
మ్బునా, జాతాఙ్కురాంచ సలిలై ర్నిస్తృణాం
శోషమానయేత్. 65

విత్తనములు వేసినచోటును గడ్డిచేఁగప్పి, పాలును, నీళ్లను కలిపి చల్లుచుండవలయును. విత్తనములు మొలచినతర్వాత, ఆ గడ్డిని తీసివేసి యెండతగులునట్లు చేయవలయును.

### వృక్షారోపణకర్తవ్యము.

పూతం పుణ్యై ర్వాద్యపుణ్యాహఘోషై
ర్భూయోభూమా వారోపితం మంత్రపూతమ్,
ప్రాతస్స్నాతశ్చోపవాసం చ కృత్వా
బీజాన్యాదౌ కాంచ నామ్భోఽభిషిక్తమ్. 66

ప్రాతఃకాలమునందు స్నానముచేసి, శుచియై, ఉపవసించి, మంగళవాద్యములు చెలంగ, బీజములు, లేక చెట్లు నాటుస్థలంబునందు పుణ్యాహవాచనముచేసి, విత్తనములకుఁగాని, లేక చెట్లకుఁగాని బంగారును దాఁకించినజలముతో అభిషేకముచేసి నాటవలయును.



అన్యచ్చ.—

శుచిస్స్నాతో బిభ్రద్వసనమమలం పూజితసురో
గురుంనత్వా దత్వావసువసుమతీంవా గుణవతే,
స్వయంబీజాన్యాదావపతికతిచిద్వాస్తుపురుషం
నమస్కృత్తః కృత్వా తదనుపరితోఽన్యః పరిజనః.

స్నానముచేసి, పరిశుద్ధుఁడై, తెల్లనివస్త్రములనుధరించి, దేవతలకును, గురువులకును, వాస్తుపురుషునకును నమస్కరించి, గుణవంతుఁ డగువానికి (విప్రునకు) సువర్ణమునుగాని, లేక భూమినిగాని దానముచేసి, మొదట యజమానుఁడు విత్తనములనుగాని, చెట్లనుగాని నాటవలయును. అనంతరము పరివారజనము నాటవలయును.

### బీజావాపనమంత్రము.

మంత్రము.—ఓమ్ విశ్వే మహితే నమోభగవతి.

ఈమంత్రముచేత భూమిని ప్రార్థించవలయును.

వసుదేవిభవేతేతి పుణ్యదేవివనేతిచ, నమస్తే సు
భగేనిత్యం ద్రుమోఽయం పరివర్ధతామ్. 68

వసుదేవీ! భవా! పుణ్యదేవీ! వనే! సుభగే! అను మంత్రమును నమస్కారపూర్వముగ జపించినయెడల వృక్షములు వృద్ధినొందును.

శశాఙ్కేతిమంత్రేణ ఇన్ద్రఈహేతిమంత్రతః,

త్ర్యమ్బకేతిచమన్త్రేణ బీజం భవతిశోభనమ్. 69

శశాంకరాయ! ఇంద్రఈహ! త్ర్యంబక! అను నీమంత్రములలో నొకదానిచే మంత్రించిన బీజములను నాటినయెడల చక్కఁగా ఫలించి మంగళ మొసఁగును.

## వృక్షారోపణఖాతాదినిరూపణము.

అవాలుకా శ్లక్ష్ణ మృదా పూరితే గర్తశోధనమ్,
కోదణ్డార్ధమితే ఖాతే జలసిక్తే వపేత్తరూన్. 70

నలువదెనిమిది యంగుళములలోఁతును, అంతియవెడల్పును గల ఖల్లమును ద్రవ్వి యందుండు ఇసుకను తీసివైచి, యందు మెత్తనిమన్ను వేసి చెట్ల మొదళ్ళను నీటిచేఁ దడిపి నాటవలయును.

ఉత్తమం వింశతిర్హస్తామధ్యమం షోడశాన్తరమ్,
స్థానాత్స్థానాన్తరం కార్య మధమం ద్వాదశాన్తరమ్. 71

చెట్లు నాటునపుడు ఒకదాని కొకటి యుండవలసిన దూరమునందు ఇరువదిమూరలు ఉత్తమమనియు,పదునాఱుమూరలు మధ్యమమనియు, పండ్రెండుమూరలు అధమమనియుఁ దెలియునది.

ఆసన్నజాతాస్తరవః సంస్పృశన్తి పరస్పరమ్,
మిశ్రైర్మూలైశ్చనఫలం సమ్యగిచ్ఛన్తి పణ్డితాః.



పైనిచెప్పినచొప్పున వృక్షములు నాటినచో వ్రేళ్లుకొమ్మలు మొదలగునవి యొకదానికొకటి పెనచుకొనక చక్కఁగా పెరుఁగుటయేగాక మంచిఫలమునిచ్చును.

## వృక్షారోపణోపయుక్తనక్షత్రములు.

ధ్రువమృదుమూలవిశాఖాగురుభం
శ్రవణస్తథాశ్వినీహస్తః,
ఉక్తానిదివ్యదృగ్భిః
పాదపస్యరోపణేభాని. 73

ధ్రువనక్షత్రములనెడి రోహిణి, ఉత్తర,ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రలును; మృదునక్షత్రములనెడి చిత్త, రేవతి,మృగశిర, అనూరాధా నక్షత్రములును; మూల, విశాఖ, పుష్యమి, శ్రవణము, అశ్విని, హస్త ఈనక్షత్రములును వృక్షారోపణమునకు శ్రేష్ఠములని త్రికాలవేత్తలు వచించిరి.

## వృక్షరక్షణమంత్రము.

మంత్రము.—ఓమ్స్వస్తికిష్కిన్ధాస్థితప్రకటపరాక్ర
మాన్తర్హితార్కమణ్డలోపజీవితస్య చ శ్రీహను
మాన్నాజ్ఞాపయతి మూషకపతంగపిపీలికాదీన్
వినాశయతి. 74

శలభాఖు పతఙ్గానాం పిపీల్యాదేర్భయేసతి,
అష్టోత్తరశతం జప్త్వామన్త్రం పత్త్రేతరోర్లిఖేత్.

మిడుతలు, ఎలుకలు, పక్షులు, చీమలు మొదలగువానివలన

భయము కల్గినపుడు పైనిచెప్పిన మంత్రమును నూటయెనిమిది మార్లు జపించి ఆచెట్లకు మంత్రమును వ్రాయవలయును.

పత్త్రేమనుం సమాలిఖ్య జప్త్వా తన్నిఖనేద్భువి,
క్షేత్రకీటపతఙ్గాఖుపిపీలాదిర్వినశ్యతి. 76

పైనిచెప్పిన మంత్రమును తాటియాకు మొదలగువానియందు వ్రాసి నూటయెనిమిదిమాఱులు జపించి, ఆయాకును చెట్టు క్రింద పాతినయెడల, పురుగులు, మిడుతలు, ఎలుకలు, చీమలు మొదలగునవి నశించును.

నీహారాచ్చణ్డవాతాచ్చ ధూమాద్వైశ్వానరా
దపి, జాలపాదాత్ప్రయత్నేన రక్షణీయా
క్షమారుహాః. 77

మంచుచేతను, అమితమైన (సుడి) గాలిచేతను, పొగచేతను, మంట మొదలగువానిచేతను, పక్షులచేతను వృక్షములకుఁ గలుగు కీడును ప్రయత్నముచేత తొలఁగింపవలయును.

విద్యుదాహతవృక్షస్య భూతిమాదాయ సర్వతః,
రక్షార్థం వికిరే దేషాం తయానహిమబాధయా.

పిడుగుపడి కాలినచెట్టుయొక్క బూడిదెను తెచ్చి చల్లినచో మంచుచే నెండినచెట్లదోషము నివృత్తియగును. (దావాగ్నిచేఁ గాలిన చెట్లబూడిదెనుకూడ చల్లవచ్చును).

సితశాల్యోదనం దధ్నా సైన్ధవేనయుతంవనే,
క్షేపణీయంచ పరితో నరాణాం దృష్టివారణమ్.



తెల్లనియన్నములో పెరుగును ఉప్పును కలిపి చెట్లకు చల్లిన యెడల మనుజులదృష్టిచేఁ గల్గినదోషము నివృత్తియగును.

### బీజావాపనకాలనిర్ణయము.

ఆషాఢే శ్రావణే మాసి బీజావాపనరోపణే,
గ్రీష్మాదన్యత్ర బాలానాం కేచిదిచ్ఛన్తిరోపణమ్.

ఆషాఢశ్రావణమాసములయందు విత్తనములు, వేయుటకును చెట్లు నాటుటకును ప్రశస్తము. గ్రీష్మఋతువు (చైత్రవైశాఖ మాసములు) నందు తప్ప తక్కిన ఋతువులందు లేఁతనారు నాటవచ్చునని కొందఱు చెప్పెదరు.

అజాతశాఖాం శిశిరే జాతశాఖాంహిమాగమే,
వర్షాగమేచసుస్కన్ధాం యథాదిక్స్థాం ప్రరోహ
యేత్. 81

మాఘఫాల్గునమాసములయందు కొమ్మలు విడువనిచెట్లు నాటవలయును. మార్గశీర్ష పుష్యమాసములయందు కొమ్మలు విడుచునట్టి నారు నాటవలయును. శ్రావణభాద్రపదమాసములయందు పెద్దచెట్లను నాటవలయును.

### వృక్షసేచనవిధానము.

గ్రీష్మేదినేదినేకార్యం సంధ్యయో రుభయోరపి,
నతేవర్షాసు సిచ్యన్తే యద్యశుష్కావసుంధరా.
అన్యర్తుషు తథా వృక్షాః సేక్తవ్యా నిర్మలైర్జలైః,

చైత్రవైశాఖమాసములందు(ఎండకాలమునందు)ప్రతిదినము

ఉదయమునందును, సాయంకాలమునందును చెట్లకు నీళ్లుపోయవలయును. శ్రావణభాద్రపదమాసములందు (వానకాలమునందు) భూమియందు చెమ్మలేనియెడల దిన మొకమాఱు నీళ్లుపోయవలయును. తక్కిన కాలములందంతయు నీళ్లు కావలసినంత పోయుచుండవలయును. అయినను సకలసమయములందును జలము నిర్మలమై యుండవలయును.

సర్వస్యాపి నవోప్తస్య సాయంప్రాతర్నిషేచనం.

క్రొత్తగా పెట్టినట్టి అన్నిచెట్లకును ప్రతిదినమును రెండుమాఱులు (ఉదయము, సాయంకాలము) నీళ్లుపోయవలయును.

## కుణపజలలక్షణము.

కురఙ్గ కీటమత్స్యానాం మేషచ్ఛాగలఖడ్గినామ్,
మాంసం గ్రాహ్యం యథాలాభం మేదో మజ్జా
వసా తథా. తాన్ సర్వానేకతః కృత్వావహ్నౌ
నీరేణ పాచయేత్, సమ్యక్పక్వాన్ క్షిపేద్భాణ్డే
తత్ర దుగ్ధంచ నిక్షిపేత్. చూర్ణీకృత్య ఖలిర్ద్దేయా
తిలానాం మాక్షికం తథా, స్విన్నాశ్చ సరసా
స్మాషాం స్తత్ర దద్యాత్ ఘృతం తథా. ఉష్ణం
జలం క్షిపేత్తత్ర మాత్రానాస్తీహ కస్య చిత్,
పక్షైకం స్థాపితే భాణ్డే కోష్ణస్థానే మనీషిణా.
కుణపస్తు భవేదేవం తరూణాం పుష్టి కారకమ్.



జింక, పురుగు, చేప, గొఱ్ఱె, పొట్టేలు, ఖడ్గమృగము వీనియొక్క దొరకినంత మాంసము దెచ్చి, పైవానిలో ఏజంతువులకు మూలుగు గలదో దానిని గైకొని కుండలో వేసి నీళ్లు పోసి మరగఁబెట్టి నువ్వులు, క్రొత్తమినుములు వీనిని చూర్ణము చేసి ఆకుండలో వేసి, పాలును, తేనెయుపోసి, పిమ్మట కొంచెము వేడినీళ్లు పోసి యెండలోఁగాని, ఉష్ణముగల చోటఁగాని, పదునైదుదినము లుంచవలయును. ఆమీఁద ఈ జలమును చెట్లకు పోసినయెడల పుష్టిగా పెరుఁగును. దీనిని బుద్ధిమంతులు కుణపజల మని చెప్పుదురు. పైని చెప్పిన కుణపజలములోఁ జేర్పవలసినవస్తువులకు ప్రమాణము లేదు. (అనఁగా దొరకినంత చేర్పవచ్చును. దొరకనివానిని మానవచ్చును).

ఫలకాలే కులుత్థైశ్చ మాషైర్ముద్గైర్యవైస్తిలైః,
శృత శీతపయస్సేకః ఫలవృద్ధ్యాది వర్ధయేత్. 88

చెట్లు ఫలించునట్టి కాలంబునందు ఉలవలు, మినుములు, పెసలు, యవలు, నువ్వులు వీనిని జేర్చి కషాయము పెట్టి చల్లార్చి పోసినయెడల మంచిఫలము నిచ్చును. అట్లు బాగుగా వృద్ధి నొందును.

## వృక్షరోగనిదానము.

నరాణా మివ వృక్షాణాం వాతపిత్తకఫాగదాః,
సంభవన్తి నిరూప్యాథ కుర్యాత్తద్దోషనాశనమ్.

మనుష్యులకుంబోలె చెట్లకును వాతపిత్తశ్లేష్మములు కలవు. వానిని నివృత్తి చేయవలయును. ఆవిషయము నిరూపింపఁబడును.

కీటజగ్ధేఽగ్ని సంప్లుష్టే వాతభగ్నేఽశనిక్షతే,
వృక్షచ్ఛేదోపచారాది పీడితేచ పృథక్క్రియా.

పురుగులచే తినఁబడినను, అగ్నిచే కాల్పఁబడినను, గాలిచే విరిగినను, పిడుగుచే కొట్టఁబడినను, ఆయుధములచే ఛేదింపఁబడినను వానివానికిందగిన చికిత్సలను వేర్వేఱుగాఁ జేయవలయును.

కృశోదీర్ఘోలఘూరూక్షోనిద్రాహీనోఽల్పవేదనః,
సధత్తే ఫలపుష్పాణి వాతప్రకృతికస్తరుః. 91

సన్నగిల్లుట, పొడవుగ పెరుఁగుట, స్థూలమగుట, కఠినముగ నుండుట, నిద్ర లేకుండుట (దిరిసెనము మొదలగునవి రాత్రి కాలమునందు ఆకులు ముడుచుకొనును. అదియే నిద్రాలక్షణము), కొంచెము ఎండ సోఁకినను వాడిపోవుట, ఇట్టి లక్షణములు గల చెట్లు వాతప్రకృతిగలవై ఫలపుష్పములు కలవై యుండును.

ఆతపాః సహనః పాణ్డుః శాఖాహీనోముహుర్యది,
అకాలఫలపాకాస్యాత్ చ్ఛాఖీ పిత్తాత్మకస్స్మృతః.

ఎండకు సహించి యుండుట, తెల్లబడుట, కొమ్మలు పలుమఱు విరిగిపోవుట, అకాలమునందు పుష్పించుకాయలు కాచుట ఇట్టి లక్షణములు గల చెట్లు పిత్త ప్రకృతిగలవి.

స్నిగ్ధశాఖాదళశ్శాఖీ సమ్యక్పుష్పఫలోజ్జ్వలః,
లతాపలితగాత్రస్తు కఫవాన్ పరిమణ్డలః. 93

దట్టమైన కొమ్మలును ఆకులును గలదియును, విశేషఫలపుష్పములు గలదియును, తీఁగెలచే నావరింపఁబడినదియును, చెట్టు



చుట్టు చెమ్మగల్గి (స్రావము గలిగి) యుండునదియును అగు వృక్షము శ్లేష్మప్రకృతిగలది.

## వృక్షచికిత్సావివరణము.

కటుతిక్తకషాయరసైః పవనః
పిత్తం కటోష్ణ లవణామ్లైః,
స్నిగ్ధమధురామ్లలవణైః
శ్లేష్మాకాయాతితరోః. 94

కారమును చేదును గల కషాయమును చెట్టుకుఁ బోసిన వాతరోగము నివృత్తి యగును. కారమును, ఉప్పును, పులుసునుగల కషాయమును వెచ్చఁగాఁ బోసినచో పిత్తరోగము శమించును. తీపు, పులుసు, ఉప్పునుగల కషాయమును గుజ్జుగాఁ బోసినయెడల శ్లేష్మరోగము నివర్తించును.

స్నిగ్ధైఃశైత్యేపిశితరసైః ప్రయాతి వాతః
సంస్నిగ్ధైర్మధురహిమైర్జలైశ్చపిత్తమ్,
కట్వామ్లై రహిమజలైః కషాయరూక్షైః
శ్లేష్మాపి క్రమవిహితైః ప్రయాతినాశమ్. 95

గుజ్జుగానుండు మాంసరసములుపోసిన వాతరోగము నివృత్తి యగును. మిక్కిలి గుజ్జుగను తీపియునుగల చల్లని జలముపోసిన పిత్తము నివృత్తి యగును. కారమును పులుపును గల వెచ్చని కషాయము పోసిన శ్లేష్మమును శమించును.

దోషైర్యస్య వినా ప్రవాళకుసుమమ్లానిర్విరూ
పం వపుః, మూలే తస్య తరోర్భవన్తి క్రిమయో
యత్నాచ్చ్యుతానుద్ధరేత్, గోమూత్రాజ్య విడ
ఙ్గసర్షపతిలైర్లిప్త్వా త్వినష్టేస్తతః, సిక్తాక్షీర
జలైరుదేతసహసా ధూపైశ్చ ధూపాయితః. 96

ఏచెట్టుకు వాతపైత్యశ్లేష్మదోషములు లేక పోయినప్పటికిని చిగుళ్లును పువ్వులును వాడునో,లేక రూపహీనమును బొందునో అప్పుడు చెట్టువేరునందు పురుగు లున్నవని తెలియునది. వెంటనే ప్రయత్నించి పురుగులను తీసి వైచి గోమూత్రము, నేయి, వాయువిళంగములు, ఆవాలు, నువ్వులు (లేక తెలకపిండి) వీని నంతయు చేర్చి తడిపి ధూపద్రవ్యములచే పొగ వేయవలయును. ఇట్లు చేసిన చెట్టు వృద్ధినొందును.

కరఞ్జారగ్వధారిష్ట సప్తపర్ణత్వచాకృతః,
ఉపచారః క్రిమిహరః మూత్రముస్తవిడఙ్గవాన్

కానుఁగువిత్తనములు, రేలవిత్తనములు, తెల్లఉల్లి, ఏడాకులరటిమట్టలు, తుంగముస్తలు, వాయువింళగములు వీనినన్నిఁటిని నూఱి మూత్రములోఁ గలిపి వృక్షమువేరునందు లేపనము చేసినచో క్రిములు (పురుగులు) నివృత్తి యగును.

కుణపజలపయోనిషిక్తమూలః
సరసిజకనవిలిప సరగా.త్రః,



తరు రనలహతో బిభర్తిభూయో
మరకతకాన్తి నిభానిపల్లవాని. 98

కుణపజలమును పాలును చెట్టుమొదట (మూలమునందు) పోసి, తామరగడ్డలరసమును చెట్టంతయు లేపనము చేసినయెడల కాలినచెట్టు ఎప్పటివలె పచ్చలవంటికాంతితోఁగూడి చిగిర్చును.

ప్లక్షాశ్వో– దుమ్బరత్వగ్ఘృతమధుమధురోచ్ఛిష్ట
దుగ్ధైర్విలిప్త, స్తమ్భైరుత్తమ్భ్య రజ్వాపరికలిత
వపుః పూరితప్లక్షమృద్భిః,సిక్తః క్షీరేణ భూయో
జలభరితతలశ్ఛిన్నవాతాదిభగ్నః, స్వస్థోభూత్వా
పుష్పాయీ కుసుమఫలభరం వ్యాతనోతి ప్రకా
మమ్. 99

జువ్వి, జిల్లేడు, మేడి వీని పట్టలను గైకొని నూఱి నేయి, సారాయి, తేనె, పాలు వీనితోఁ గలిపి చెట్టునకు లేపనము చేసి పోటీపెట్టి (ఇతరములగు మ్రానికంబములచే చెట్టును పైకెత్తి దానిని పడనీక చేర్చికట్టి) జువ్విచెట్టు మొదటనుండు మట్టిని కూరి, పాలుపోసి పిమ్మట నీళ్లు పోసినయెడల, గాలిచేఁ గొట్టువడి నేలంబడిన వృక్షము యథాప్రకారము చక్కఁగా వృద్ధి నొంది మంచిఫలము నిచ్చును.

వృక్షస్యాశనిదగ్ధస్య జీవనం శృణు భేషజమ్,
ఘనోశీరమధూకైశ్చముద్గామాషాయవాస్తిలాః.
పిష్ట్వాక్షీరామ్బుసంసిక్తైస్సేచయేత్తమభీక్ష్ణశః,

సంసేకాత్ప్యాయతశ్శీఘ్రం ప్రకృతిస్థో భవేత్తరుః.

పిడుగువలన కాలిన వృక్షములకు ఔషధమును వినుము. తుంగముస్తలు, వట్టివేళ్లు, ఇప్పవేళ్లు, పెసలు, మినుములు, యవలు, నూగులు వీనినన్నింటిని పిండిచేసి పాలతోను నీళ్లతోను కలిపి చెట్టును తడుపుచుండినచో నావృక్షము మరల మునుపటి వలె నుండును. పువ్వులు పూచి కాయలు కాచును.

జనయిత్వా ఫలకుసుమే యః పునరుపయాతి
వృద్ధతాం శాఖీ, స క్షీరః కుణపజలై ర్భూయ
స్సిక్తః ఫలత్యేవ. 102

ఏచెట్టు కొన్నాళ్లు పూచి కాచి పిమ్మట వృద్ధత్వ మొందునో, ఆచెట్టుకు కుణపజలమును, పాలునుగలిపి పోసినయెడల, ఎప్పటి యట్లు పుష్పఫలభరిత మగును.

అసేకతోఽత్యన్తనిషేకతశ్చ
శాఖావిశోష్యం ఫలినో నిరూప్య,
సప్తాహమాత్రం ద్రుతమేవసర్పి
ర్విడఙ్గదుగ్ధేన నిషేచనీయః. 103

వృక్షములకు జలము అధికముగా పోయుటవలనను, పోయక పోవుటవలనను సంభవించునట్టి చెట్లకొమ్మలు ఎండిపోవుటయు, పండ్లు రాలిపోవుటయు చూచి శీఘ్రముగానే నేయి, పాలు వీనితో వాయువిళంగములచూర్ణమును గలిపి ఏడుదినములు పోయవలయును.



ఉన్నిద్రతామత్స్య సుగన్ధితా చ
ప్రవాళహానిస్సపిపీలికత్వమ్,
త్వగ్భ్రంశతా వారికృతాదజీర్ణా
త్తరోర్భవేత్తత్ర చికిత్సనీయమ్. 104

ఆకులు ముడుచుకొనుట, చేఁపలవంటి వాసన, ఆకులు రాలుట, చీమలు మూగియుండుట, పట్టవీడుట ఇవి జలముచేఁ గలిగిన అజీర్ణరోగము. దీనికి చికిత్స చేయవలయును.

తన్మూలదేశే పరశుప్రహారైః
విస్రావితం దోషరసం నిహత్య,
క్షౌద్రాజ్యజన్తుఘ్నతిలైః ప్రసిక్తం
మృత్పూరితం దుగ్ధజలైర్నిషిఞ్చేత్. 105

ఉదకమువలనఁ గల్గిన అజీర్ణరోగము గల వృక్షముయొక్క అడుగుభాగమును గొడ్డలిచేఁ గొట్టి అందుండు విషజలమును స్రవింపఁజేసి తేనె, నేయి, వాయువిడంగములు, నూగులు వీనినినూఱి గొడ్డలిచేఁ గొట్టినచోట పూసి, పైన మన్నుపూసి, పాలును నీళ్లును పోయవలయును.

శర్కరాతిలగోక్షీర వారిసేకాత్తథాతరోః,
శోషశ్శామ్యతివృక్షస్య లేపాద్ధూపోపచారతః.

చక్కెర, నువ్వులు వీనిని నూరి ఆవుపాలతోఁగాని, నీళ్లతోఁగాని కలిపి పోసినయెడల వృక్షములయొక్క శోష (వాడి

పోవుట) నివృత్తియగును. పైనిచెప్పిన వస్తువుల లేపనముచేతను, ధూపముచేతను శోష నివారణమగును.

ప్రియఙ్గువక్సతక్కారీ వేతసార్జునవల్కలైః,
క్షీరసిద్ధైర్విలిప్తానాం స్రావశ్శామ్యతి శాఖినామ్.

ప్రేంకణము, తక్కిలి, ప్రబ్బ, మద్ది ఈ చెట్లపట్టలును వస యుచు జేర్చి నూరి పట్టించినయెడల వృక్షములయొక్క స్రావము నివృత్తి యగును.

## నీరసోద్భవపద్ధతి.

శర్కరాయష్టిమధుకం విడఙ్గక్షీరవారిభిః,
సేకేస్వభావతోమ్లాన మపిస్వాదు ఫలంలభేత్.

చక్కెర, అతిమధురము, వాయువిళంగములు వీనిని. నూరి పాలతోను నీళ్లతోను కలిపి పోయుచున్నచో, వాడినవృక్షము సైతము మంచి తీయని ఫలము నిచ్చును. (అనఁగా ఇట్లుచేయు టచేత పండ్లకు రుచి యధికమగునని భావము.)

## సుగంధకరణపద్ధతి.

సురభిసుమనోలబ్ధామోదాం నిధాయ చ మృత్తి
కాం ధవ ఖదిరయోః క్వాథామ్భోభి సుగన్ధ
నిరీక్షణాత్, మలయజరజోలేపా ద్ధూపా ద్ఘృత
స్య చ భూరుహం వ్రజతి కుసుమం నిర్గన్ధానా
మతీవ సుగన్ధతామ్. 109



కగ్గలిపట్ట, కాచు వీనిని కషాయము పెట్టి, అందు సుగంధ ద్రవ్యములను (కచోరము, దవనము, మరువము, పెద్దలవంగ పట్ట, తుంగముస్తెలు, వట్టివేరు, కురువేరు, మరాటిమొగ్గలు, జాపత్రి, ఏలకులు ఇత్యాదివస్తువులు) నూరి వైచి, చెట్టుకుఁ బోసి చందనమును లేపనముచేసి, నేయి ధూపము వేసినచో పుష్పములకు మంచివాసన కలుగును. ఇట్లు చేయుటకు మునుపు పరిమళపుష్పములను చెట్టు మొదట వేసి మన్నుతో కప్పి పెట్ట వలయును. అనంతరము కషాయము పోయవలయును.

## ఫలపుష్పపతనపద్ధతి.

పుష్పితశ్శాల్మలీవృక్షో హిఙ్గునా లిప్యతే యది,
మూలదేశేపతత్యాశుచిత్రంపుష్పాణ్యసంశయః.

పుష్పించిన బూరుగుచెట్టు వేరునందు ఇంగువను లేపనము చేసిన, త్వరగా పువ్వులన్నియు రాలిపోవును.

కుళుత్థక్వాథసేకేన ప్రణశ్యన్తి మహీరుహామ్,
తత్క్షణాదేవ పతతి పుష్పాణి చ ఫలానిచ. 111

ఉలవలకషాయమును చెట్టునకు పోసినయెడల త్వరగా పువ్వులును పండ్లును రాలిపోవును.

## స్త్రీకృతదోహదలక్షణము.

అశోకశ్చరణాహత్యా వకుళో ముఖసీధునా,
ఆలింగనాత్కురవక స్తిలకోవీక్షణేనచ. 112
కరస్పర్శేన మాకన్దో ముఖరాగేణ చమ్పకః,

పల్లావతః కర్ణికారః సిన్ధువారో ముఖానిలాత్.
గీత్యా ప్రియాభిర్నితరాం నమేరు ర్హసితేన చ.

అశోకవృక్షము (స్త్రీలు) తన్నుటచేతను, పొగడ ఉమియుటచేతను, గోరింట ఆలింగనముచేతను, తిలకము చూచుటచేతను, మామిడి చేతితో తాఁకుటచేతను, సంపెగ ముఖరాగముచేతను, కొండగోఁగు మాటలాడుటచేతను, వావిలి ఊపిరి వదలుటచేతను, మోరటచెట్టు సంగీతముచేతను, సురపొన్న నవ్వుటచేతను పుష్పఫలభరితమై వృద్ధినొందును. (ఇది కవిసమయ సిద్ధము).

### అంకోలతైలవిధి.

నిస్తుషాఙ్కోలబీజాని చూర్ణయిత్వా ఽథభావ
యేత్, సప్తధాతిలతైలేన మర్దయే దుష్ణవా
రిణా. తత్తైలంగ్రాహయేద్యత్నాత్ తైలకారస్య
యన్త్రతః, అథవా కాంస్యపాత్రేతు తేన కల్కేన
లేపయేత్. ఉత్థాయ స్థాపయే ద్ఘర్మే సమ్ముఖంతు
పరస్పరమ్, తయో రధః కాంస్యపాత్రే పతితం
తైలమాహరేత్. 116

పైపొట్టుతీసిన ఊడుగు విత్తనములను చూర్ణించి, ఏడుమార్లు నువ్వులనూనెతో వేఁడినీళ్లు పోసి మర్దించి, గానుగలో నుంచి నూనె తీయునది. అట్లు చేయుటకు అనుకూలముగాని యెడల, కంచుపాత్రలో పైని చెప్పిన ఊడుగుచూర్ణపుముద్దను పట్టించి ఎండలో ఏటవాలుగా నుంచి, దిగువ తైలముపడుటకై వేఱొక కంచుపాత్రనుంచిన తైలము దిగును. (ఈతైలము వృక్షవిచిత్రకరణమునం దుపయుక్తము.)



### పుష్పదోహదలక్షణము.

జాతీనాం మల్లికాయాశ్చ గన్ధతోయం పరం హి
తమ్, సదాపుష్పితజాతీనాం కూర్మమాంసం
ప్రశస్యతే. 117

జాజిమల్లెలు, మల్లెలు వీనికి చందనము నూఱి కలిపిన జలము పోయవలయును. ఎల్లప్పుడును పువ్వులు పూచెడి జాతుల కన్నింటికిని తాఁబేలు మాంసమును గెత్తముగా వేయుట శ్రేష్ఠము.

దినాన్తే సురయా సిక్తా కరవీరకురణ్టకైః,
మాధవీ కుసుమంసూతే సర్వకాలే మనోహరమ్.

గన్నేరు, గోరింట, బండిగురివెంద అను వీనికి సాయంకాలమునందు కల్లుపోసినయెడల నిరంతరమును పుష్పించును.

అజావిగోశకృద్భిర్వా జలై రాసేచ్యపోషయేత్,
సర్వవృక్షలతాదీనాం ఫలన్తి సతతం ధ్రువమ్.

మేఁక, గొఱ్ఱె, గోవు వీని గెత్తమును చెట్లకును, తీఁగెలకును వేసి నీళ్లుపోసినయెడల సదాకాలమును పుష్పఫలభరితమై యుండును.

### సామాన్యదోహదలక్షణము.

వృక్షగుల్మలతాదీనా మేషసామాన్యదోహదః,

విడఙ్గతణ్డులైర్మిశ్రమిశ్రితేశఫరామిషమ్. 120
గోశకృన్మూత్రసలిలై ర్లేపాత్సప్తవాసరమ్,
సంసేకః పాదపాదీనాం ఫలపుష్పవివర్ధనమ్. 121

చెట్లు, పొదలు, తీఁగెలు మొదలగువానియొక్క సామాన్య దోహదము చెప్పఁబడుచున్నది. వాయువిళంగములు, బియ్యము, చేఁపలమాంసము (చేఁపలు) వీనిని గోమయము (పేడ)తోను, గోమూత్రముతోను చేర్చి చెట్టు మొదట (మూలమునందు) ఏడుదినములు లేపనము చేసి నీళ్లు పోయుచున్నయెడల పువ్వులును పండ్లును చక్కఁగా వృద్ధినొందును.

యవముద్గతిలైర్మాషైః కులుత్థైః క్వథితంజలమ్,
శిశిరీకృత్య తేనైవ సంసించే న్మూలదేశతః. 122
ప్రవాళపత్రకుసుమఫలసంపత్తిహేతవే,

యవలు, పెసలు, నువ్వులు, మినుములు, ఉలవలు వీనిని కషాయము పెట్టి చల్లార్చి చెట్లు మొదలగువానికి పోయుచున్నచో చిగుళ్లు, ఆకులు, పువ్వులు, పండ్లు చక్కఁగా వృద్ధి నొందును.

ఖర్జూరనారికేళానాం వంశస్య కలమస్య చ 123
పలలేన సతోయేన సిక్తో వృద్ధికరస్మృతః,

ఖర్జూరము, నారికేళము, వెదురు, వరిపైరు వీనికి మాంసముయొక్క నీళ్లుపోసిన చక్కఁగా వృద్ధినొందును.

మాషముద్గమురాబీజైః క్వథితై ర్వారిశీతలైః.



చూర్ణితైర్మరిచామిశ్రైర్లవణేన సమన్వితైః,
కృతసేకో ఫలత్యాశు నారికేళతరుస్సదా. 125

మినుములు, పెసలు, మరువముపిత్తులు వీనిని కషాయము పెట్టి, అందు ఉప్పును, కల్లును చేర్చి టెంకాయచెట్టునకు పోసినచో నిరంతరమును కాయలు కాచును. (ఎల్లపుడును అన్నిఁటికిని కషాయమును చల్లార్చియే పోయవలయును.)

క్రముకస్య పలాశేన కృతసంవేష్టనక్రియః,
హర్షకణ్టకతానీవ ఫలాని పనసో భవేత్. 126

పోఁకచెట్టు ఆకులను పనసచెట్టుకు చుట్టిన చక్కఁగా ఫలించును.

సృగాలగోధసారఙ్గకారణ్డైస్సూకరోద్భవైః,
మేధోభిః క్వథితైః క్షీరైః పఞ్చపల్లవసంయుతైః.
సుసేచనం సమాసాద్య సకృదప్యాలవాలకే,
మాకన్దభూరుహాః కాలే దధతే ఫలసంపదా. 128

నక్క, ఉడుము, జింక, కన్నెలేడి, పంది వీనిమాంసమును పంచపల్లవము లనఁబడు రావిచిగుళ్లు, మఱ్ఱిచిగుళ్లు, జువ్విచిగుళ్లు, మామిడిచిగుళ్లు, మేడిచిగుళ్లు వీనిని పాలతో కషాయము బెట్టి మామిడిచెట్టు పాదిలో నొక్కమాఱు పోసినచో, మామిడిచెట్టు చక్కఁగా ఫలించును.

క్రోడక్రోష్ట్వాఖు వసయా సకురఙ్గతురఙ్గయోః,

పఞ్చపత్త్ర జలక్షీర దధ్నా దామ్రతరుః ఫలేత్.

పంది, నక్క, ఎలుక, జింక, గుఱ్ఱము అను వీని మాంసమును పంచపల్లవములును చేర్చి పైని చెప్పినట్లుచేసి మామిడిచెట్టునకుఁ బోసిన చక్కఁగా ఫలించును.

మేషామిషామ్బుసంసేకః తత్కేశామిషధూపితః,
శ్రేయానయం ప్రయోగో హి దాడిమీఫల
వృద్ధయే. 130

దానిమ్మచెట్టునకు మేఁక మాంసము కడిగిన నీళ్లుపోసి, మేఁక మాంసమును, మేఁకబొచ్చును చేర్చి పొగవేసినయెడల మంచి పండ్లు పండును.

మధ్వాజ్యం త్రిఫలా లేపై ర్ధ్రీమైరాజా మిషో
త్థితైః, లేపితా ధూపితామూలే ఫలంత్యాశ్వైవ
దాడిమాః. 131

మేకమాంసము, కరక్కాయ, తాండ్రకాయ, ఉసిరికకాయ వీనిని నూఱి, నేయి తేనె చేర్చి దాడిమచెట్టు అడుగుభాగమున పట్టించి, పైన చెప్పినవస్తువుల పొగవేసిన తాటికాయలంత పండ్లు పండును.

కుళుత్థచూర్ణైః పాఠీనః సలిలక్వథితైః కృతమ్,
సంసేచనై ర్దాడిమానాం ఫలసంపత్తి వృద్ధయే.

ఉలవలు చూర్ణముచేసి, చేఁపలు చేర్చి కషాయము పెట్టి దానిమ్మచెట్లకు పోసిన విశేషముగా ఫలించును.



మాతులుఙ్గీ ఫలంచైవ సృగాలక్రవ్యదోహ
దాత్, గుడక్షీరామిషామ్భోభిస్సేకేస్యుఃఫల
ద్రుమాః. 133

మాదీఫలవృక్షమునకు నక్కమాంసమును, బెల్లమును పాలతోఁ గలిపి చెట్టునకువేసిన ఆమాంసము కడిగిన నీళ్లను పోసిన చక్కఁగా ఫలమిచ్చును. ఇట్లే దబ్బ, కిచ్చిలి మొదలగు జాతులకును జేయనగును.

యస్యకస్యాపిపిశితైః గుడగోక్షీరసంయుతైః,
సుసిక్తా యది నారఙ్గీ ఫలత్యేవ న సంశయః. 134

కిచ్చిలిచెట్టునకు ఏజంతువు మాంసమునైనను సరే కడిగిన నీళ్లలోఁ బెల్లమును పాలును జేర్చి పోసిన మంచిఫలము నిచ్చును. ఏజంతువు మాంసమునైనను, జంతువునైనను కిచ్చిలిచెట్టుక్రింద పాతిన మంచి ఫలమిచ్చును. (ఇది అనుభవసిద్ధము).

ఖాత్వాలవాలమాషాఢే పిణ్యాకైఃపరిపూరయే
త్, తతోజమ్బీరవృక్షస్య ఫలన్తి ఫలసంపదః.

నిమ్మచెట్టుచుట్టు ఆషాఢమాసమునందు చక్కఁగా పాదిచేసి, తెలికపిండివేసిన విశేషముగా కాయలుకాచును.

నారికేళీ మురాముద్గా మాషీక్వథితశీతలైః,
చూర్ణితైర్నక్తమాలేపాత్ సమర్ధనవ లేఫలేత్.

టెంకాయచెట్టునకు మరువము, పెసలు, మినుములు వీనిని కషాయముపెట్టి చల్లార్చిపోసినప్పటికిని, లేక, పైనిచెప్పినవస్తువులనునూఱి చెట్టుకు పట్టించినను మంచివయస్సునుబొందిఫలించును.

నిక్షిప్యమూలే లవణం కపాలతుషశర్కరాః,
వివర్ధనీయసానియతం నారికేళీఫలంభవేత్. 137

టెంకాయచెట్టుక్రింద ఉప్పు, ఎముకలు, ఊముక, ఇసుక వీని పాతినచో మంచి ఫలమిచ్చును.

ప్రతిసంవత్సరం ప్రావృట్కాలే పూగమహీరుహాః,
పురీషమాలవాలేషు నిక్షిపేత్ఫలదాయకః. 138

ప్రతిసంవత్సరమును వర్షాకాలమునందు పోకచెట్లపాదుల యందు మలమునుంచిన చక్కఁగా ఫలించును.

దంతస్య చూర్ణాగ్నితప్తా అయఃకృతశలాకయా,
ఫలమూలస్థలేవిద్యాత్ఫలవత్కదళీభవేత్. 139

ఏనుఁగుదంతపుపొడితోఁ గాల్చిన ఇనుపసలాకుతో అరఁటి చెట్టు మూలమునఁ (అడుగునఁ) బొడిచినయెడల గొప్పకాయలు కాచును.

వరాహాశ్వశకృద్వహ్నౌ తప్తత్తరుశలాకయా,
మూలసంస్పర్శనాన్మోచా దధతేవిపులంఫలమ్.

పంది పెంటికలు, గుఱ్ఱపుపెంటికలు వీని నిప్పులో ఇనుపసలాకును గాల్చి ఒక్కొక్క అరఁటిచెట్టువేరునందు పొడిచినయెడల చాలకాయలు (పెద్దకాయలు) కాచును.

పురాణకృతసమ్మిశ్రకరీషత్తుషభస్మనా,
పూరితాకదళీ కాలే వారసిక్తాఫలప్రదా. 141



ప్రాతగిల్లిన పేఁడయొక్కయు, ఊముకయొక్కయు బూడిదెను అరఁటిచెట్టునకువేసి కాలముతప్పక నీరుపోసిన మంచిఫలమొసంగును.

మధుయష్ట్యుదకంచైవ బదరీణాంప్రశస్యతే, తి
లాశ్చమధుయష్టిశ్చ చూర్ణేన సమభాగతః. 142.
మిశ్రాభ్యాం క్షౌద్రతోయాభ్యాం కుర్యాత్కు
సుమజన్మని, మూలేతుకృతసంసేకో బదరీ ఫల
తేక్షణాత్. 143. మధురాణిసుగంధీని సుమహాంతి
ఫలానిచ.

తేనెయు, అతిమధురమువేసి నాననిచ్చిన జలము రేగుచెట్టుకు ప్రశస్తము. నువ్వులు అతిమధురము వీనిని సమభాగముగా చూర్ణించి, తేనెయు నీళ్లునుకలిపి పోసిన రేగుచెట్టు చక్కఁగా పూచును. (అనఁగా కాయలు కాచునని భావము.) పైనిచెప్పిన జలమును పోయుచున్నచో తీపును, మంచివాసనయు, పెద్దవియు నగు రేగుపండ్లు పండును.

తిలపిష్టకణాగుంజా శ్యామాసిద్ధార్థలాఙ్గలీ. వచా
చూర్ణపయస్సిక్తా శ్చమ్పాస్స్యుః కుసుమాన్వి
తాః, సృగాలమత్స్యమాంసాద్యై శ్చమ్పకేషు
ప్రదాపయేత్. 145

తెలకపిండి, పిప్పళ్లు, గురివెందగింజలు, ప్రేంకణపుగింజలు, తెల్లావాలు, వత్సనాభి, వస వీనినన్నిటిని చూర్ణించి పాలలోఁ గలిపి సంపెగచెట్టునకు పోసిన చక్కఁగా పుష్పించును. నక్క

మాంసము, మేదస్సు మొదలగునవి సంపెగచెట్టునకు శ్రేష్ఠమైన గెత్తమని తెలియుచున్నది.

నిధాయ మల్లీవల్లీనాం గుల్మేషు పిశితం తృణమ్,
నిర్దహేద్యది తాః పుష్పైః జాయతే సుమనో
హారైః. 146

మల్లెచెట్లపొదలను కసువుతోఁగాల్చిన మంచిపువ్వులు పూచును. (ఇట్లే మొల్లచెట్లకును చేయఁదగును.)

ద్రాక్షాభవతిసుస్వాదు ఫలపూరరసాన్వితా,
క్వాథంశశకమాంసస్యశకృత్త్వేకం ప్రదాపయేత్.

చెవులపిల్లి (కుందేలు) మాంసకషాయము ఒక్కపాలు, దాని పెంటికలు ఒక్కపాలును చేర్చి, ద్రాక్షచెట్టునకు వేసిన గొప్పవియు తీపునుగల ద్రాక్షపండ్లు పండును.

ఖర్జూరబిల్వాలికుచాస్సితసర్షపేణ
పిణ్యాకతశ్చతుషవారివశేనచామ్రాః,
ఏలాలతానిచుళపత్రజలోక్షితేన
సవ్రీహిణాచ సలిలేన చ యాన్తి వృద్ధిమ్. 148

ఖర్జూరకము, బిల్వము, నిమ్మ ఈవృక్షములు తెల్లావాలపిండి వేయుటచే వృద్ధినొందును. మామిడిచెట్టు తెలికపిండి, ఊముక వేసి నీళ్లుపోసిన వృద్ధినొందును. ఏలకితీఁగెలు, ప్రబ్బలియాకు వేసి నీళ్లు పోయుటచేతను, వడ్లువేసి నీళ్లుపోయుఁటచేతను వృద్ధినొందును.



ప్రాచీనామలకతరోః ప్రియాహిమాషాః
క్షీరామ్భోహితమిహబాలతిన్దుకానామ్,
మ్రియన్తే యవరజసాచనారికేళా
స్సర్వేషాం భవతి రుచిర్హినిమ్నభూమౌ. 149

ముసలి ఉసిరికచెట్టునకు, (అన్ని ఉసిరికలకును) మినుములు వృద్ధికరము. తమ్మిచెట్టునకు పాలును నీళ్లును హితకరము. యవలపిండి, (లేక వరిబియ్యపుపిండి మొదలగునవియు)తవుడు, కడుగు ఈ మొదలగునవి నారికేళవృక్షమునకు హానిచేయును. (కనుక ఇవి టెంకాయచెట్టునకు పనికిరాదు.) అన్నిచెట్లకును మెరక భూమి పనికిరాదు.

కురఙ్గకిటిసారఙ్గసృగాలాశ్వాదిమేదసా,
క్వథితేనసుదుగ్ధేనపఞ్చపల్లవవారిణా,
కృతసేకోభవేదాశుసహకారోఽతిసౌరభః. 150

లేడి, పంది, ఏనుగు, నక్క, గుఱ్ఱము మొదలగుజంతువుల మూలుగుయొక్క కషాయముచేతను, పాలచేతను, పంచపల్లవముల జలముచేతను, మామిడిచెట్టు వృద్ధినొంది మంచివాసనగల ఫలము నిచ్చును.

ఘృతకుణపజలావరాహవిష్ఠా
సలిలమతీవసుఖాయదాడిమానామ్,
క్వథితమథకుళుత్థచూర్ణకంవా
నిజమపివృద్ధికరంసదాఫలాఢ్యమ్. 151

నేయి, కుణపజలము, పంది పెంటికలు వీనితోఁ జేరిననీళ్లు దాడిమచెట్టుకు హితకరము. లేక, ఉలవకుండికిగాని, దానికషాయముగాని పోసినయెడల దాడిమచెట్టు నిరంతరమును ఫలమిచ్చును.

యత్రిఫలాశఫరీదళలిప్తో
ధూపితఆజ్యఫలత్రయధూమైః,
ఆమ్లఫలైరిహదాడిమశాఖీ
తాళఫలానివిడమ్బయతీవ. 152

దాడిమచెట్టునకు కరకతాడి,ఉసిరికలును, చేపల పొలుసును చేర్చి నూరి లేపనము చేసి, కరకతాడి ఉసిరికెల చూర్ణమును నేయియుంకలిపి ధూపము వేసినచో మామిడిపండ్లవలెను, (పెద్దజాతి మామిడిపండ్లవలెను) తాటిపండ్లవలెను పండ్లుపండును. (అనఁగా అంత పెద్దదిగా నని యర్థము.)

దధిమస్తుకాంజికసురాబదరీ
తిలమేధికాకుణపసీధుపయః,
ఫలినీకదమ్బకేసరికాః
కురుతేసుగన్ధబహుపుష్పయుతాః 153

పెరుగు, మీఁగడ (లేక వెన్న),గంజి,సారాయి, రేగుపండ్లు, నువ్వులు, మెంతులు, కల్లు, కుణపజలము అనునివి ప్రేంకణము, కడిమి, నాగకేసరము అనునీమూఁడుచెట్లను మంచివాసనఫల విశేషపుష్పములు గలవానినిగాఁ జేయును. (అనఁగా పైనచెప్పిన వస్తువులు ఈమూఁడు చెట్లకును హితకరములు).



సిక్తామ్భోభిః పలలఝుషయోః కుక్కుటానాం
పురీషం, మూలే దత్వా సకుసుమఫలాగోస్తనీ
బుద్ధిమేతి, స్కన్ధంన్యస్తైః పనసతరవోఽప్యాశు
పాలాలభాస్త్రైః, మూలాదగ్రం దధతే చ వచా
వారిసిక్తాః ఫలాని. 154

మాంసముయొక్కయు చేపలయొక్కయు కడిగినసీళ్లును, కోడిమలమును, ద్రాక్షచెట్టునకు వేసిన పుష్పఫలవృద్ధికల దగును. పనసచెట్టునకు (బోదెయందు) వెంటిని (కసవుతోఁ పేనినదారము) చుట్టి వసకలిపినసీళ్లుపోసిన, చెట్టుకొనమొదలు అడుగు వఱకును మంచిఫలమిచ్చును.

సర్పిర్గుడక్షీరమధూపచారం
దత్వా నిషిక్తా చ కపిత్థబిల్వౌ,
పీయూషకల్పాన్యపి మాంసలాని
ఫలాన్యనంతాని సదాదధాతే. 155

వెలగచెట్టునకును, మారేడుచెట్టునకును నేయి, బెల్లము, పాలు, తేనె ఇవి వేసి సీళ్లుపోసినచోఁ మంచిరుచియు గిజరునుగల గొప్పపండ్లు నిరంతరమును పండును.

కోశాతకీదళశిఫాక్వథితామిషామ్భః
సంసేకనాచ్చసుకణారజసాచయుక్తః,
లబ్ధోపచారమథధూపజలాభిషిక్తః
శోభాం బిభర్తి నితరాంహి మధూకవృక్షః. 156

బీరాకులును, దానితీఁగెలును కషాయమును, మాంసపు

నీళ్లను ఇప్పచెట్టుకు పోసి, పిప్పలిపొడితో ధూపము వేసిన మిక్కిలి చక్కఁగా వృద్ధినొందును.

తిలయష్టిమధుమిశ్రితజలసేకతర్పితా బదరీ, [రం.
కుణపై రుపచితమూలాః ఫలతిఫలంశర్కరామధు

నువ్వులు, అతిమధురము వీనిని చూర్ణించి నీళ్లలోఁగలిపి పోసినను, కుణపజలమును పోసినను చక్కెరవంటి తీయని రేగు పండ్లు పండును.

అజైడకా సూకర విడ్విహఙ్గ
విష్ఠోపచారేణచ బీజపూరః,
భూయోశ్వమూత్రావిజితారిసిక్తః
ఫలాని ధత్తే సుబహూని శశ్వత్. 158

గొఱ్ఱె, పొట్టేలు, పంది, పక్షి వీనిమలమును వేయుటచేతను, గుఱ్ఱము మూత్రమును పోయుటచేతను మాతులుంగము (దబ్బ) మిక్కిలి ఫల మొసంగును.

వృశ్చికకణ్టకవిద్ధాసురభిఘృతధూపితానిఖిలలతాః,
మూషకకోలవసాభిస్సంసిక్తాస్సుఃఫలైర్నమ్రాః.

తేలుకొండితో గ్రుచ్చి, మంచినేయిధూపము వేసి, ఎలుకలయొక్కయు, పందులయొక్కయు క్రొవ్వును వేసినచో సకల లతలును ఫలభారముచే వంగియుండును. (అనఁగా తఱచుగా కాయలు కాచునని భావము).

కుష్ఠపత్త్రసురాముస్తతగరోశీరచూర్ణకైః, మిశ్రి
తేనామ్భసా సేకాత్ మాసం సౌరభసమ్భవః. 160



చెంగల్వకోష్టు, ఆకుపత్త్రి, (పచ్చాకు అని కొందఱందురు.) సారాయి, తుంగముస్తలు, తగిరిస, వట్టివేళ్లు వీనిని చూర్ణించి నీళ్లలోకలిపి చెట్టునకుఁ బోసిన, ఆచెట్టుయొక్క పుష్పములు ఒకనెలదాఁక పరిమళముగలవై యుండును.

సిద్ధార్థకదలీఫలానిశఫరీవిట్కోలమార్జాలయో,
రేతేషాం సమభాగమాజ్యసహితం చూర్ణం తరు
భ్యో హితమ్, దత్తం ధూపవిలేపనోపచరణైరా
ప్యాయనం రోగహృ చ్ఛాఖాః పల్లవయుక్ఫలం
మధుకరవ్యాలోలపుష్పచ్ఛదః. 161

తెల్లావాలు, అరఁటియాకులు, చేపలు, పంది, పిల్లి వీని మలము, సమభాగముచేర్చి, నేతితో ధూపమిడిన సకలవృక్షములును రోగవిముక్తినొంది, పుష్టికలవై మంచిపుష్పఫలములతోను, కొమ్మలు చిగుళ్లు మొదలగు వానితోను గూడియుండును.

ధూపో ఘృతస్య సమ్మృదోయవవారిసిక్తో
నిత్యం చ దుగ్ధసలిలైః కుణపామ్బుభి ర్వా,
లేపో విడఙ్గతిలకల్కకృత శ్శిశూనాం
వృద్ధిం కరోతి పరమాం ఖలు భూరుహాణామ్.

నేతితోధూపము వేసి, యవలుకడిగిననీళ్లుగాని, పాలును జలమును కుణపజలమునుగానిపోసి, వాయువిళంగములు, నువ్వులు వీనినూరి లేపనము చేసినయెడల సకలవృక్షములును వృద్ధి నొందును.

49197

అఙ్కోలక్వాథతోయేన మిశ్రితం ఘృతమాక్షి
కమ్, వసాకిటికురఙ్గాణామేతైస్సిక్తామహీరుహాః.

సిద్ధార్థకఫలోపేతా స్సర్వదాఫలశోభితాః,
జాయన్తే పత్రపుష్పాఢ్యాస్సుచ్ఛాయారోగవర్జితాః.

ఊడుగాకు కషాయముతో నేయిని, తేనెను గలిపి చెట్టునకు పోసి, పందియొక్కయు, జింకయొక్కయు క్రొవ్వును (లేక, మాంసమును) వేసి నీళ్లుపోయుచుండిన సదాకోరినంత ఫలమిచ్చుచుండును. మంచినీడనిచ్చును. (అనగా చెట్టువృద్ధినొందును.) రోగరహితమై మంచియాకులు, పువ్వులు గలిగి శోభించుచుండును.

## వృక్షవిచిత్రకరణము.

పద్మినీబీజచూర్ణంతు భావ్య మఙ్కోలతైలతః,
న్యస్తం జలే మహాశ్చర్యం తత్ క్షణాత్పద్మసమ్భవః.

తామరవిత్తులచూర్ణమును అంకోలతైలమునందు నాననిచ్చి జలమునందుంచిన, వెంటనే తామర తీగెలు పుట్టును.

బీజం నీలోత్పలోద్భూతం సిక్తమఙ్కోలతైలతః,
జలే న్యస్తం మహాశ్చర్యం జాయతే పుష్పసంచయః.

నీలోత్పలము (నల్లకలువ) విత్తనములను, ఊడుగు తైలములో తడిపి జలమందు వైచిన వెంటనే తీగెలు బయలు వెడలి పుష్పించును.

యాని కానిచ బీజాని జలస్థలజజానిచ,
అఙ్కోలతైలలిప్తాని తాని తాన్యుద్భవన్తివై.

జలమునందును స్థలమునందునుగల సకలబీజములను ఊడుగు తైలమున నానబెట్టిన అన్నియు వెంటనే చెట్లగును.

శతశోఽఙ్కోలసంభూతఫలకల్కేన భావితమ్,
ఏతత్తైలేన వా బీజం శ్లేష్మాతకఫలేన వా. 168



వాపితం కరకామిశ్రం మృదితం క్షణజన్మకమ్,
దళభాగానతాం శాఖాం వహన్తీతి కిమద్భుతమ్.

ఏవిత్తనములనైనను అంకోలతైలముచేగాని, విరిగి విత్తనముల తైలముతోగాని నూరుమార్లు తడిపి వడిగండ్లనీళ్లచే తడిపిన భూమియందు నాటినచో వెంటనే ఆకులు కొమ్మలతోగూడిన చెట్టుగా పుట్టును. (విరిగివిత్తనముల తైలమును అంకోల బీజతైలమువలెనే చేయవలయును).

మాహిషేణ పురీషేణ తన్మూత్రేన చ భావితమ్,
సప్తవారముపయ్యుప్తం బీజం కుముదసంభవమ్.

కలువదుంపను ఎనుపపేడలోను, ఎనుపమూత్రములోను ఏడుమార్లు భావనచేసి నాటిన వెంటనే చెట్టగును.

క్షిప్త్వా కార్పాసబీజాని గోమయేనాసకృద్వసేత్,
సించేద్గోమయతోయేన రూఢాన్యేతద్విధానతః
వరాహవసయామాంసం సలిలేనచ సేచయేత్,
త్యక్త్వా కార్పాసతాం యాతి జమ్బీరజ
విధానతామ్. 172

ప్రత్తివిత్తనములను ఆవుపేడలోను, ఆవుపంచితములోను భావనచేసి, నాటి, పందిక్రొవ్వును మాంసము కడిగిన నీళ్లను పోయుచున్నయెడల నిమ్మచెట్టు మొలచును.

మూలేషు క్షీరసిక్తేషు జపాప్రసవమోహినీ,
ఇక్షుఖణ్డావదాతాని ప్రసూనాని ప్రసూయతే.

దాసనపుచెట్టునకు పాలుపోసినచో తెల్లగాపుష్పించును.

ఘృతలేపస్తు శుభ్రత్వే లాహిత్యే క్షౌద్రలేపనమ్,

కుర్యాదశేషకుసుమేష్వథా హ్యాత్యయం క్రమః

ఎఱ్ఱపూవులు పూచెడిచెట్టు వేళ్లకు నేయిపట్టించిన తెల్లగా పూచును. తెల్లగాపూవులు పూచెడిచెట్టువేళ్లకు తేనె పట్టించిన ఎఱ్ఱగాపూచును. ఇట్లు అన్ని చెట్లకును చేయవచ్చును.

పారిజాతతరోర్మూలే ఛిద్రితే వినివేశయేత్,
మల్లీవల్లీం ప్రతస్మిన్ కాలే నైకత్వమాగతే,
తద్వృతే మూలమాచ్ఛిద్యా ద్విధస్తతరుసంస్థితాః.
సాసూతే రక్తకుసుమం పూర్వగన్ధమనోహరమ్.

పారిజాత (పగడమల్లె) చెట్టువేరునందు బొక్కచేసి అందు మల్లెతీఁగెను దూర్చి మట్టితోఁగప్పి, అవి రెండును ఏకమైన మీఁద మల్లెచెట్టుయొక్క వేరును కత్తిరించివేయునది. పిమ్మట మల్లెతీఁగె పూయునపుడు పువ్వులు ఎఱ్ఱగా నుండుటయేకాక మంచివాసనగల్గి మనోహరముగా నుండును.

యద్వర్ణభావితంబీజంయద్వర్ణోదకసేచితమ్,తద్వ
ర్ణపుష్పాన్ జనయేత్కాలే సర్వమహీరుహామ్.

ఏచెట్టువిత్తనములకైనను ఏయేరంగుగల నీళ్లుపోయుదుమో, ఆయారంగుగల పుష్పములు పుష్పించును.

ఉత్తమార్కతరోర్బీజ మస్థియుక్తే మహీతలే,
ఉత్పాదయేద్రక్తపుష్ప మపి శ్వేతార్కభూరు
హామ్. 178

తెల్లజిల్లేడు విత్తనములను ఎముకలు గల భూమిలో నాటినచో ఎఱ్ఱపువ్వులు పుష్పించును.

వార్తాకఫలబీజాని విభావ్యమధుసర్పిషా,



గోమయాలిప్తసుషిరే కూశ్మాణ్డఫలవద్భవేత్.

వంగవిత్తనములను తేనెతోను, నేతితోను భావనచేసి పేడలో (గెత్తము చక్కగావేసి) నాటిన పెద్దకాయలు కాచును.

వృక్షశుష్కేశిగ్రుఫలే కిఞ్చిద్బీజం విహాయచ,
కారవేల్ల్యాశ్చ బీజాని తత్ర నిక్షిప్యయత్నతః.
తయోర్ద్వయోశ్శ్లేషనార్థం సమ్యక్సూత్రేణబన్ధ
యేత్, ఖాతయిత్వా వపేద్బీజ ముభయోః
ఫలతే ఫలమ్. 181

చెట్టునందే యెండిన మునగకాయను దీసి దానిలోని విత్తనములను కొన్నిటిని దీసి వైచి దానికి బదులు కాకరవిత్తనములుంచి, పిమ్మట చక్కగా దారముతోఁగట్టి భూమిలోనాటి నీళ్ళుపోయుచున్న యెడల రెండు జాతులకాయలు కాచును.

ఆర్ద్రానుదారితే కన్దే నీలపీతాదివర్ణతా, కుసు
మానాం సమాపూర్య క్షౌద్రాజ్యాభ్యాం విలేప
నమ్, తత్తద్వర్ణప్రసూనానాం జాయతే మహ
దద్భుతమ్. 183

పచ్చికలువగడ్డను దెచ్చి దాని యడుగున మన కిష్టమైన వర్ణమును లేపనముచేసి తేనె, నేయి వీనిని పట్టించి నాటిన, మనము ఏవర్ణమునుంచితిమో ఆవర్ణముగల పువ్వులు పూచును.

వాసరాణి దశదుగ్ధవాసితం బీజమాజ్యలవయో
జితం తథా, గోమయేనపరిమర్దితం యథాక్రోడ
మార్గపిశితైశ్చ ధూపితమ్. మేషసూకరవసా
సమన్వితం రోపితంచ పరికర్మితం క్షితౌ, క్షీర

సంయుతజలావసేచితం జాయతే కుసుమయుక్త
మేవ తత్. 184

ఇష్టమైన విత్తనములను గైకొని పాలలో ప్రతిదినమును నానవేసి, (ప్రతిదినమునానవేసి మరల మరల యెండపెట్టవలయును.) కొంచెము నేయి పట్టించి మరల పాలలో వేసి, ఆమీఁద ఆవుపేడలో పిసికి వేఱేకుండలో వేసి పందియొక్కయుం, జింకయొక్కయుం మాంసమును పొగవేసేది. తర్వాత మేకయొక్కయుం, పందియొక్కయుం క్రొవ్వుతో నావిత్తనములను పిసికి భూమిలో నాటి, పాలును నీళ్ళును కలిపి పోయుచున్న యెడల, చెట్టుపుట్టునపుడే మొగ్గలతోఁగూడ పుట్టి పుష్పించును.

యవతిలనిశాపలాశైరుపచితమూలా తదమ్బు
సిక్తాచ, జ్వలదనలోపమ మసకృత్కార్పాసతూ
లకంసూతే. 185

యవలు, నువ్వులు, పసుపుచెట్టాకులు వీనిని ప్రత్తిచెట్టుకు వేసి నీళ్ళుపోయుచున్నచో ఎఱ్ఱని దూదికల్గును.

శాల్మలీత్వఙ్నిశానీలాత్రిఫలాకుష్ఠసీధుభిః,
సకృల్లేపోపచారేణ శుకపక్షనిభంభవేత్. 187

బూరుగుచెక్క, పసుపు, నీలి, కరక, తాడి, ఉసిరికలు, చెంగల్వకోష్టు, సారాయి వీనిని ప్రత్తిచెట్టునకు లేపనము చేసిన చిలుక ఱెక్కలవంటి పచ్చని దూది కల్గును.

మఞ్జిష్ఠాతిలయవపీతసారసైః జీవన్తీదళ సహితై
ర్మనశ్శిలాజైః, గోజావిప్రచురపయశ్శ్రితైర్వి
లిప్తాత్కార్పాసా ద్భవతి హితూలకం ఖనీలమ్.



మంజిష్ఠి, నువ్వులు, యవలు, చింతగింజలు, జీవంతియాకు, మనశ్శిల వీనిని చెట్టునకువేసి, ఆవు, గొఱ్ఱె, మేఁక వీనిపాలను పోయుచున్నచో ఆకాశమువంటి నల్లనిదూది కల్గును.

సంపక్వేక్షురసవిదారితకన్దవిలిప్తమూలభోగస్య,
సిక్తస్యేక్షురసేనచ తరోరకాలేభవేత్కుసుమమ్ ।

పాకముచేసి చల్లార్చిన చెఱకురసమును చెట్టువేరున పోసి మన్నుగప్పి, పాకముచేయని చెఱకురసమును పోసిన, అకాలమందు పుష్పించి కాచును.

తిలఖలివిడఙ్గగోమయవిలోడితేక్షురససేచితస్యతరోః,
ఫలకుసుమమకాలభవంమనోహరం ఫలతి లోకస్య.

నువ్వులు, కడుగు, వాయువిళంగములు, గోమయము వీనిని చెట్టుమొదటవేసి, చెఱకు రసముపోసిన, అకాలమందు పుష్పించి ఫల మిచ్చును.

మధుయష్టితిలాకుష్ఠమధుపుష్పవినిర్మితమ్,
మోదకైశ్ఛాదితే మూలేనిరస్థిస్స్యాత్ఫలంతరోః.

తేనె, అతిమధురము, నూగులు, కోష్టు, ఇప్పపువ్వులు వీని నంతయుచేర్చి కుడుములుచేసి (లేక నూఱి ముద్దచేసి)చెట్టు వేరుననుంచి మన్నుగప్పిన, టెంకలేని పండ్లు పండును.

మధుకకుసుమగుఞ్జాశర్కరోదుమ్బరాజ్యం
సమధునిహితమన్తః కాణ్డముత్కీర్యబద్ధ్వా,
ఉపరిచపరిలిప్తం మత్స్యవిడ్భిస్తరూణాం
జనయతిఫలమేత త్స్వాదు సేకా దనస్థి. 191

ఇప్పపువ్వులు, గురిగింజలు, చక్కెర, మేడికాయలు, నేయి, తేనె వీనినంతయుఁజేర్చి, చెట్టునుతొలిచి, దానియందు

పైనిచెప్పిన వస్తువులనుంచి, చక్కఁగా మూసి కట్టి, చేపలకొట్టలతో లేపనము చేసి, తీయనినీళ్లను బోయుచున్నచో, టెంకలేని కాయలు కాచును.

తత్కాలనిహితస్యోచ్చైః ఛాగస్యస్కన్ధచర్మణా,
బద్ధాయాం వృక్షశాఖాయాం ఫలపాకో నజాయతే.

అప్పుడే చంపిన మేఁకయొక్క జబ్బతోలును చెట్టుమూలమున చుట్టిన ఆచెట్టులోని కాయలు పండక యట్లే నిలిచి యుండును.

బద్ధశ్చర్మతృణాభ్యాం విడఙ్గమధుదుగ్ధవెల్లితోలిప్య,
శాఖీపయోఽమ్బుసేకాచ్చిరమపి పక్వం ఫలంధత్తే.

చర్మముతోఁగాని, గడ్డిమెంటితోఁగాని చెట్టునుచుట్టి, వాయువిళంగములు, తేనె (అతిమధురము), పాలు వీనిని చెట్టుమూలమునకు లేపనముచేసి, పాలును నీళ్లను గలిపి పోయుచున్నచో చాలకాలము దాఁక చెట్టునపండ్లును సైతము రాలక యుండును.

మీనకోలవసామాంస చణకక్షారభావితమ్,
యస్యకస్యాపివాబీజం ద్రుతంపుష్పంఫలంభవేత్.

చేపయొక్కయు, పందియొక్కయు క్రొవ్వును సెనగలను, ఉప్పును చేర్చి, యందు ఏవిత్తనమునైనను తడిపి నాటినయెడల శీఘ్రముగ పుష్పించి కాయలు కాచును.

కుళుత్థక్వాథతోయేన ద్రుతంపుష్పంఫలంత్యజేత్,
కింశుకార్జునతర్కారీ లవణామ్బుక్షణేన వా. 195

ఉలవలకషాయమును; మోదుగు, మద్ది, తక్కిలి అను వీనియాకులకషాయమును; ఉప్పునీరును చెట్లకుఁబోసినచో వెంటనే పువ్వులును కాయలును రాలిపోవును.



మాహిషకరీషమూత్రైర్మృదితవిశుష్కాన్దినానియత్స
ప్త,కుముదఫలబీజముప్తం జనయతికరవీరవిటపంతత్.

గేదెపేడయుఁ, గేదెమూత్రముగలిపి, దానియందుకలువవిత్తనములను ఏడుదినములుభావనచేసి నాటిన గన్నేరుచెట్టుపుట్టును.

కూశ్మాణ్డవృన్తాక పటోలకాదిబీజం వచాభావిత
ముస్తసిక్తం, విశోధితాయాం భువి సర్వకాలం
ఫలాన్యనస్థీని మహాన్తి దగ్ధే. 197

గుమ్మడు, వంకాయ, పొట్ల యీ మొదలగు విత్తనములను వసనీళ్లలో నానబెట్టి, నాటి, వసనీళ్ళుపోయుచున్నయెడల విత్తనములు లేని గొప్పకాయలు ఎల్లపుడును కాచును.

వృన్తాకబీజంఘృతమాక్షికాక్తం విశోధితం గోమ
యలిప్తరన్ధ్రే, జాలస్య కూశ్మాణ్డ ఫలస్య తప్తం
పక్వంగృహీతం ఫలితం మహాత్స్యాత్. 198

వంగవిత్తనములను నేయితోను, తేనెతోను భావనచేసి యెండఁబెట్టి, దోరకాయగానుండు గుమ్మడికాయకు పేడపూసి, పిమ్మట ఆకాయలో సన్నబెజ్జము వేసి, యందు పైనిచెప్పిన వంగవిత్తనములను వేసి, చక్కఁగా గోమయముచేఁగప్పి, గుమ్మడిపండు పండినమీఁద, అందుండు వంగవిత్తనములను నాటిన, విశేషముగా కాయలు కాచును.

శశకూర్మాసృఙ్మధ్యే బహుభావితమామ్రజంబీజం,
రూఢం సిక్తందుగ్ధైః ఫలతి ఫలం సర్వకాలేషు.

కుందేలు, తాఁబేలు రక్తములో పలుమాఱుమామిడిటెంకను భావనచేసి నాటి పాలుపోయుచున్న సదాఫలించుచుండును.

క్రిమిరిపుయష్టిమధుగుడదుగ్ధవిలేపితో విభీతతరుః,
భవతిసుధాజలసిక్తస్స్వభావతిక్తోమధురఫలోఽపి.

వాయువిళంగములు, అతిమధురము, తేనె, బెల్లము, పాలు వీనినంతయుఁ నూఱి, స్వభావముగా చేఁదైన తాండ్రచెట్టు మూలమునందు లేపనము చేసి, పాలను నీళ్ళనుగలిపి పోయుచున్నచో, తీయని పండ్లు పండును. (అనఁగా పైని చెప్పఁబడినట్లొనర్చినచో సకల వృక్షములును మంచి తీయని పండ్లు పండునని భావము.)

రమ్యాభ్యరామే ప్రథమఫలితే ప్రాచిభద్రం చ వహ్నౌ,
పుష్పం చేచ్ఛత్రువృద్ధిః పితృపతిదిశి చేత్ స్వాత్సు
హృద్బంధునాశః, నైరృత్యాంపుత్రలాభో వరుణది
శి విపన్మారుతే నేత్రరోగః, కౌబేర్యాం సర్వసంప
ద్భవతి హరదిశి శ్రీస్తదారామవృద్ధిః. 201

అరఁటితోఁటయందు (లేక, ఇంటియందు) మొదటి గెల తూర్పునవేసిన శుభము. ఆగ్నేయమున శత్రువృద్ధి. దక్షిణమున బంధుమిత్రనాశము. నైరృతి దిక్కున పుత్రప్రాప్తి. పశ్చిమమ ఆపద. వాయుదిశను నేత్రరోగప్రాప్తి. ఉత్తరమున సం: ఈశాన్యమున ఐశ్వర్యమును ఆరామవృద్ధియును గల్గును.

## ఫలశ్రుతి.

ఏతత్సర్వంపరిజ్ఞాయ వృక్షారామం సమాచరేత్,
ధర్మార్థకామమోక్షాణాం ద్రుమేభ్యస్సాధనంయతః.

ఈశాస్త్రమందలి విషయముల నంతయుఁ దెలిసికొని, పురుషుఁడు ధర్మార్థకామమోక్షములకు వృక్షములు సాధనమగుటవలన, వృక్షారామముల నొనర్పవలయును.

వృక్షాయుర్వేదము సంపూర్ణము.

చెన్నపురి : (శ్రీ [illegible] ప్రెస్సున ముద్రితము.—1933—750.

| | | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|---|
| సాముద్రికశాస్త్రము, సటీక | | ... | 0 | 4 |
| డిటో తెనుఁగుపద్యకావ్యము | | ... | 0 | 6 |
| అష్టకవర్గు, సాంధ్రతాత్పర్యము | | ... | 0 | 4 |
| సనత్కుమారగృహవాస్తువు | | ... | 0 | 3 |
| శకునశాస్త్రము, (శిఖినరసింహశతకము) | | ... | 0 | 4 |
| సారావళి, సాంధ్రతాత్పర్యము | | ... | 3 | 0 |

## నిఘంటువులు.

| | | | | |
|---|---|---|---|---|
| త్రికాండశేషము, సటీకము | | ... | 1 | 12 |
| విశ్వకోశము | ,, | ... | 2 | 8 |
| మేదినీకోశము | ,, | ... | 4 | 0 |
| హారావళి | ,, | ... | 0 | 12 |
| అమరము, మూలము | | ... | 0 | 8 |
| అమరము, సటీక | | ... | 1 | 0 |
| డిటో మేలుకాగితములు, కాలికోబైండు | | | 1 | 12 |
| గురుబాలప్రబోధిక, చక్కని ప్రతి | | ... | 4 | 0 |
| ధనంజయనిఘంటువు | | ... | 0 | 12 |
| నానార్థరత్నమాల | | ... | 1 | 0 |

## వైద్యగ్రంథములు.

| | | | | |
|---|---|---|---|---|
| ఇలాజుల్ గుర్బా, కాలికోబైండు | | ... | 3 | 0 |
| అనుపానమంజరి, సాంధ్రతాత్పర్యము | | ... | 0 | 8 |
| కాలజ్ఞానము | ,, | ... | 0 | 4 |
| గదనిగ్రహము | ,, | ... | 2 | 8 |
| చక్రదత్త | ,, | ... | 3 | 12 |
| నాడీజ్ఞానము | ,, | ... | 0 | 4 |
| భేషజకల్పము | ,, | ... | 0 | 6 |

| | | | వెల 1-8 |
|---|---|---|---|
| అమృతమంజరి, సాంధ్రతాత్పర్యము | | ... | |
| [illegible] | ,, | ... | |
| [illegible] | ,, | ... | |
| చికిత్సానిర్ణయము | | ... | |
| చికిత్సాసారము | | ... | |
| మశూచికము (Small Pox) | | ... | |
| బసవరాజీయము, ఆంధ్రతాత్పర్యసహితము | | ... | |
| రాజమార్తాండము | ,, | ... | 6 |
| భోజరాజీయము | ,, | ... | 6 |
| విషవైద్యచింతామణి | ,, | ... | [illegible] |
| శార్ఙ్గధరసంహిత, క్రొత్తకూర్పు | | ... | 8 |
| శార్ఙ్గధరకృతత్రిశతి | ,, | ... | 6 |
| సుశ్రుతశారీరము | ,, | ... | 2 |
| సద్రసనిఘంటువు, (అభిధానరత్నమాల) | | ... | 0 |
| సహదేవపశువైద్యశాస్త్రము | | ... | C |
| సర్వౌషధిగుణకల్పకము | | ... | 2 |
| సూతికాచికిత్స, డా॥ వరదప్పనాయుడు | | ... | 1 |
| మాధవనిదానము, ఆంధ్రతాత్పర్యము | | ... | 3 |
| వస్తుగుణమహోదధి | | ... | 5 |
| అష్టాంగహృదయము, సూత్రస్థానము | | ... | [illegible] |
| డిటో చికిత్సాకల్పస్థానములు | | ... | 5 |
| డిటో శారీరనిదానస్థానములు | | ... | 3 |
| డిటో ఉత్తరస్థానము | | ... | 6 |
| రావణకుమారతంత్రము, సాంధ్రతాత్పర్యము | | ... | [illegible] |

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.

END OF
TITLE